# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :193 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: బుధవారం 02-10-2024 | పేజీలు:4 వెల: 2.00


## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం..నలుగురు వ్యక్తుల దుర్మరణం

ఆదిలాబాద్, అర్ధరాత్రి ఇంటికి చేరే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. కారులో ఇంటికొస్తున్న సమయంలో ..మరో 15 నిమిషాలైతే ఇంటికి చేరేవారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను రాసుకుంటూ దూసుకెళ్లింది. అదుపు తప్పి సిమెంట్ కాల్వలో బోల్తాపడటంతో నలుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద జాతీయ రహదారి-44 పై సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. అదుపు తప్పిన కారు డివైడర్‌ను రాసుకుని దాదాపు వంద మీటర్లు వెళ్లి ప్రమాదానికి గురైంది. అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో మోయిజ్(60),అలీ(8),ఖాజా మోయినొద్దీన్(40),మొహమ్మద్ ఉస్మానుద్దీన్(11) దుర్మరణం పాలయ్యారు. ఆయేషా ఆఫ్రీన్,ఫరీద్,ఎక్రా,సాథ్‌లు తీవ్ర గాయాలపాల య్యారు. వీరిని సంఘటనా స్థలం నుంచి మూడు 108 అంబులెన్స్‌ల ద్వారా రి మ్స్‌కు తరలి ంచారు. వీరంతా ఆదిలాబాద్‌కు చెందినవారే. మేకల గండి నుంచి ఆదిలాబాద్ 15 కి.మీ.దూరం.15 నిమిషాల్లో ఇంటికి చేరే వారని అంతలోనే మృత్యువు కబళించిందని బంధువులు రోదించారు.

## పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడు: కేటీఆర్



హైదరాబాద్: మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కేటీఆర్). హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజల ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వారిపై సీఎం పగపట్టారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని. మూసీమే లూటో.. ఢిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని. మూసీ పరివాహక ప్రాంతంలోని వాసులను అడవిలోకి పంపడానికి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చి చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ సహాయం చేస్తుంది. మీకోసం బీఆర్ఎస్ కోర్టులో కొట్లాడుతామని భరోసా ఇచ్చారు. కేటీఆర్'తెలంగాణల పెద్ద పండుగ అంటే దసరా. కానీ హైదరాబాద్‌లో లక్షలాది మంది పేదలకు నిద్రలేకుండా చేసింద్రు. ఎప్పుడు ఇండ్లు కూలగొడుతారో, ఎప్పుడు తమ ఇంటి మీదికి బుల్డోజర్ పంపుతరో అన్నట్టు భయపడుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో పేదలకు కంటిమీద కునుకులేకుండా పోయింది. మన హక్కులు మనం తెలుసుకున్నప్పుడు.. ఏ ప్రభుత్వం కూడా వచ్చినట్లు మనమీదికి రాదు. రేవంత్ రెడ్డి అడ్డుమారిగుడ్డిగా ముఖ్యమంత్రి అయి పది నెలలు అయింది. హైదరాబా ద్‌లో రేవంత్ రెడ్డి ఎవరూ ఓట్లు వేయలేదు. అందుకే ఇక్కడి ప్రజలపై పగబట్టిండు. పదినెళ్ల ముందట ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నాడని, తాను ముఖ్యమంత్రికాంగనే ముసలవ్వ, ముసలయ్యకు ఇద్దరికీ పెన్షన్ ఇస్తానని చెప్పిండు. కేసీఆర్ రూ.2 ఇస్తున్నాడు, నేను రూ.4 వేలు ఇస్తా అన్నడు. అత్తకేమే రూ.4 వేలు, కోడలుంటే రూ.2500 ఇస్తానన్నాడు. ఆరు గ్యారంటీలు అన్నడు. మరి ఒక్కరికన్న వచ్చినా రూ.2500, రూ.4వేలు వచ్చాయా?. ఆడపడుచు పెండ్లికి రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తానడు.. కానీ తులం ఇనుమన్నా వచ్చిందా?. బంగారం రాదు. ఇనుము రాదు. మన్ను కూడా రాదు. ఇట్లా ఎన్ని కథలు చెప్పిండు.రైతులకు రూ.15 వేలు ఇస్తానన్నాడు. ఇచ్చిండా. ఆరు గ్యారంటీలు.. నూరు రోజులు అన్నడు. మూడొందల రోజులైంది. అందరికన్నా బుడ్డ పైసా అన్న వచ్చిందా. హామీలకు సంబంధించి ఒక్క పైసా ఇవ్వలేదు. మూసీని రూ.లక్ష 50 వేల కోట్లతో సుందరీకరించి లండన్ లెక్క చేస్తాడట. ఇక్కడున్న పేదలను అడవిల పడేస్తాడట. మనమంతా చూస్తూ ఊరుకుందామా. ఇక్కడ 38 ఇండ్లకు ఆర్బీ ఎక్స్ అని రంగులు వేసిపోయింద్రట. పక్కింటికి రంగేసి పోతే నాకెంతని ఊకోవద్దు. ఇండ్ల మీదికి జేసీబీ వచ్చిన, బుల్డోజర్ వచ్చినా కంచె అడ్డం పెట్టండి. 40, 50 ఏండ్ల నుంచి ఇక్కడే ఉంటున్నాం. ఇండ్లు ఎలా కూలగొ డుతరని ఆ బుల్డోజర్ డ్రైవర్‌ను అడగండి.ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ఇందిర మ్మ చెప్పిందా.. సోనియమ్మ చెప్పిందా ఇండ్లు కూలగొట్టమని?. ఇందిరమ్మ ఇండ్లు కడతమన్నారు. ఇప్పుడు ఇండ్లు కూలగొతమంటున్నారు. ఇక్కడున్న ఇండ్లను కూలగొట్టి హెూటల్ కడుతా, పార్కులు కడతా అంటే ఎవరికోసం?. గవర్నమెంట్లకు రాకముందు నల్లబిల్లులు కడుతా, కరెంటు బిల్లులు కడుతా అన్నడు. ఎప్పుడన్నా చెప్పిండా ఇండ్లు కూలగొడుతా అని. ఇండ్లు కూలగొడుతా అంటే ఓట్లు పడుతుండేనా?. మీరు గెలిపించిన ఎమ్మెల్యే ఇక్కడున్నాడు. మరీ మీరు గెలిపించిన ఎంపీ ఎక్కడపోయిండు. కిషన్ రెడ్డి ఏడపోయిండు. గరీబోళ్లను లేపేయమని కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి కూడ బలుకున్నారా?. మీకు కష్టం వచ్చినప్పుడు ఎవరు మీతో ఉంటారో ఒక్కసారి అర్థం చేసుకోండి. ఎవరి నియ్యత్ ఏందో ఆలోచించండి. దేవుని పేరుచెప్పి ఓట్లేయించుకుడు కాదు.. పేద ప్రజలే దేవుండ్లనుకుంటే వాళ్లకు కష్టం వచ్చినప్పు డు వాళ్లకోసం నిలబడే టోడు నాయకుడు. అంతేతప్ప దేవుని పేరుచెప్పుకుని ఓట్లేయించుకుని పదవులు కూర్చొని ప్రజలకు కష్టం వచ్చినప్పుడు తప్పించుకుని తిరిగోడు నాయకుడు ఎట్లయితడని కిషన్ రెడ్డిని అడుగుతున్నాడు.ఇయ్యాల ఒక్క అంబర్‌పేట నియోజకవర్గంలోనే 16 వందల కుటుంబాలను రోడ్లపై పడేస్తున్నారు.

## మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు...

హైదరాబాద్,అక్టోబర్1: మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరివాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు



ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వేను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆ ఇళ్లను కూల్చివేయనున్నారు.

## వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి కవిత



హైదరాబాద్,అక్టోబర్1: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మంగళవారం వైద్యపరీక్షల కోసం గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్లో చేరారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో తీహార్ జైలులో ఉన్న సమయంలో గైనిక్ సమస్యలు, తీవ్ర జ్వరంతో పలుసార్లు తీవ్ర అనారోగ్యానికి కవిత గురైన విషయం తెలిసిందే. గతంలో తిహాడ్ జైల్లో ఉండగా కవిత రెండుసార్లు అస్వస్థతకు లోనయ్యారు. జూలై 16న తొలిసారిగా కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత జూలై 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి కావేరి బవేజా దృష్టికి కవిత తీసుకెళ్లారు.ఆ తర్వాత ఆమె విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే కవితకు వైద్యం అందించారు. ఆ తర్వాత ఆగస్టు-22న మరోసారి కవిత అస్వస్థతకు గురయ్యారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి, తిరిగి జైలుకు తీసుకెళ్లారు. కొంతకాలంగా కవిత గైనిక్ సమస్యలతో బాధపడుతూ ఉండటం.. దీనికి తోడు ఇటీవల వైరల్ జ్వరం బారినపడ్డారు. దీంతో.. కవిత భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. కవిత జైల్లో ఉండగా 11 కిలోల బరువు తగ్గారు. ఈ విషయాన్ని స్వయంగా ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పడంతో కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆందోళన చెందిన పరిస్థితి. ఆమె సుమారు ఐదున్నర నెలలు జైలులోనే ఉన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఆమె సుమారు 11 కేజీల బరువు తగ్గారు.అంతేకాదు.. సోదరి పడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన అన్న.. ఒక్కొక్కటిగా విషయాలను బయటకు చెప్పారు. కవితకు బీపీ పెరగడంతో మాత్రలు వేసుకోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాదు.. జైలు శుభ్రంగా లేదని, కవిత చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. 11 వేల మంది ఖైదీలు ఉండాల్సిన తిహాడ్ జైల్లో 30 వేల మంది ఉన్నారని తెలిపారు. బెయిల్ విషయంలో ట్రయల్ కోర్టుతో పాటు హైకోర్టులో కూడా కవితకు నిరాశే ఎదురైంది. ఈ ఏడాది ఆగస్టు-27న కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. విచారణ తర్వాత కవితకు బెయిల్ వచ్చింది.

## పేజర్లను పేల్చిన ఇజ్రాయిల్.. తనిఖీ భారత ఆర్మీ చీఫ్ ఏమన్నారంటే

న్యూఢిల్లీ: భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది(ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది) ఇవాళ ఓ కార్యక్రమంలో ఉంది. అక్కడ ఆయన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఇటీవల లెబనాన్‌లో పేజర్లు పేలిన విషయం తెలుస్తుంది. అయితే ఆ పేజర్లను బాంబులుగా మార్చింది ఇజ్రాయిల్. మరి ఇలాంటి ఘటనలో ఇండియా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలన్న ప్రశ్నకు జనరల్ ద్వివేది సమాధానం ఇచ్చారు. ఆ పేజర్లు తైవాన్ కంపెనీకి చెందినవని, కానీ వాటిని హంగేరీ కంపెనీకి సరఫరా చేశారని, హంగేరి కంపెనీ వాటిని లెబనాన్‌కు పంపిందన్నారు.ఇజ్రాయిలీలు ఓ ఆఫర్ కంపెనీని క్రియేట్ చేసి.. హిజ్‌బొల్లాకు మాస్టర్‌స్ట్రోక్‌లు ఇచ్చిన ఆయన. దీని కోసం ఎన్నో ఏండ్ల ప్రణాళిక అవసరం అని, అంటే ఆ దేశం ఆ ప్లాన్ ఎప్పుడో వేసిందన్నారు. మనం పోరాడుతున్న తీరుతో యుద్ధం ప్రారంభం కాదు అని, మనం ప్లానింగ్ స్టార్ట్ చేసిన రోజు నుంచే మొదలైనట్లు అవుతుందని ఆర్మీ చీఫ్ ద్వివేది అభిప్రాయ పడ్డారు. ఇదే చాలా ముఖ్యం అని ఆయన చెప్పారు. ఇక మన దేశం గురించి ఆలోచిస్తే, సప్లయ్ చెయిన్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. టెక్నిల్ స్థాయిలో అయినా లేక మాన్యువల్ స్థాయిలో అయినా కచ్చితంగా ప్రస్తుతం స్థాయిల్లో పర్యావేక్షణ ఉండాలన్నారు.అమర్‌నాథ్ యాత్రలో ఈసారి భక్తుల సంఖ్య ఇప్పటికే 5 లక్షలను దాటిందని, జమ్మూకశ్మీర్‌కు




రెండు కోట్ల మంది టూరిస్టులు వచ్చినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం ఇద్దరు ఉగ్రవాదులను మాత్రమే రిక్రూట్ చేశారని, గతంలో ఈ సంఖ్య 300 వరకు ఉండేదన్నారు. వీటక్రీడ పరిశీలిస్తే, శాంతి, సామరస్యం దిశగా మనం వెళ్తున్నట్లు అనిపిస్తోందన్నారు. ఉగ్రవాదులు ఎక్కువ శాతం విదేశీయులే ఉన్నారు, సెక్యూర్టీ దళాలను పునరుత్తే చేశామన్నారు. పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తేనే ఆ రాష్ట్రం నిలకడగా ఉంటుందన్నారు.

## ఈ టైమ్‌లో పబ్లిక్ మీటింగ్ పెట్టడం తగ్గునా..



తిరుమల :ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల పర్యటనకు రావడాన్ని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విమర్శలు గుప్పించారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా.. భక్తులను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారా? అని నిలదీశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబును తప్పుబట్టిన తర్వాత ప్రస్తావించిన ఆయన.. బహిరంగ సభ నిర్వహించడం న్యాయమేన అని ప్రశ్నించారు.తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ అంశంపై సుప్రీం స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తప్పుడు, నిరాధార ఆరోపణలకు చెంపపెట్టు అని తిరుపతి ఎంపీ మద్దిళ్ల గురుమూర్తి. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిపిన నెయ్యి వాడారని చంద్రబాబు చేసిన ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయాల్లో లాగొద్దని వ్యాఖ్యానించడం చంద్రబాబుకు మరో ఎదురుదెబ్బ అని. అత్యంత పవిత్రమైన తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని, ఆయన ప్రసాదాలను రాజకీయ లబ్ధి కోసం అనవసరంగా వివాదంలోకి లాగి వైసీపీలోకి, వైఎస్ జగన్‌పై దుష్ప్రచారం చేయడానికి చంద్రబాబు చేసిన ప్రయత్నం విఫలమైందని అన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. సుప్రీంకోర్టు జోక్యంతో తిరుపతి బాలాజీ లడ్డూ కల్తీపై చంద్రబాబు చేసిన బూటకపు ఆరోపణలు త్వరలోనే బహిర్గతమవుతాయని తెలుస్తోంది.సరైన విచారణ లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినందుకు చంద్రబాబుకు సుప్రీంకోర్టు చివాట్లు పెట్టిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తిరుపతి ఎంపీ గురుకుల గుర్తు చేశారు. అత్యంత సున్నితమైన ఈ విషయం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయడం, తిరుపతిలో బహిరంగ సభ నిర్వహించడం న్యాయమేన అని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలను మరోసారి దెబ్బతీయడం సమంజసం అనుకుంటున్నారా? అని నిలదీశారు. మీ ముఖ్యమంత్రిలా మీరు కూడా తిరుపతి లడ్డూ ప్రసాదం విషయంలో ప్రజలు, భక్తులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారా? అని ప్రశ్నించారు.

## బిజెపి దీక్షతో కాంగ్రెస్‌లో భయం

హైదరాబాద్,అక్టోబర్1: బీజేపీ చేపట్టిన రైతుదీక్షతో కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రైతు దీక్ష కొనసాగుతోంది. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ 24 గంటల నిరంతర దీక్షలో ఉన్నారు. వీరి దీక్షకు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. మంగళవారం ఉదయం ఇందిరాపార్క్ వద్దకు చేరుకున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ దీక్షకు మద్దతుతెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీక్షపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారని... ఆయనకు వయసు మీద పడిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రాంతీయ పంటలను విస్మరించారని.. ఇప్పుడు రేవంత్ అదే ఫాలో అవుతున్నారని మండిపడ్డారు. హైడ్రాపై హైకోర్ట్ మొట్టి కాయలు వేసిందన్నారు. ముస్లింల ఇండ్లను ముట్టుకోలేదు. చుట్టాలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నేతలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ టార్గెట్ అంతా హిందువులే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరించడం , బ్లాక్ మెయిల్ చేయడం రేవంత్ నైజమన్నారు. 2 పంటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయం చేశారన్నారు. గుజరాత్ ఆదాయం మోదీ హయాంలో ఎంత పెరిగిందో తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పైసలు ఎలా సంపాదించాలనే ధ్యాసనే ఉందంటూ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్‌లు చేసి జైళ్లల్లోకి వెళ్లారన్నారు. కేసీఆర్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల్లో ఉంటాడో పీకుతాడో తెలియదంటూ కామెంట్స్ చేశారు. కేటీఆర్, కవితల మోసం చూసి ఎవ్వరూ కూడా ఓటు వేయరన్నారు. మొన్నటి వరకు ముసలోడు కేసీఆర్ ఉండే ఇప్పుడు ఆయన వయస్సు 74. ఇక ఇతనితో ఏం కాదు అంటూ ఎంపీ ధర్మపురి



అరవింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా... రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిర పార్క్ వద్ద 24 గంటలుగా బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ నిరంతర దీక్ష చేస్తున్నారు. రుణమాఫీ సగంమందికి కూడా పూర్తి చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. వెంటనే అందరికీ 2 లక్షల రుణమాఫీ చేయాలని కమలం పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. రైతు భరోసా, బోనస్ కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా.. బీజేపీ దీక్షపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రుణమాఫీ చేశారా అని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం రైతుల ఆదాయం రెట్టింపు చేసిందా అని మంత్రి తుమ్మల అడిగారు. మంత్రి తుమ్మల వ్యాఖ్యలకు మహేశ్వర రెడ్డి, ఈటల కౌంటర్ ఇవ్వనున్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు 24 గంటల దీక్షను బీజేపీ నేతలు విరమించనున్నారు.

## సంపాదకీయం

బుధవారం 02-10-2024

# అసమతుల్యత


'ఎక్కడమ్మా నువ్వు లేనిది?/ ఏమిటీ నువ్ చేయలేనిదీ?/ వ్యవసాయంలో నువు లేకుంటే/ నోటికాడికి కూడే రాదు/ సమాజ గమనం నువు లేకుంటే గతితప్పి గంగపాలవుతుంది' అంటారు కవి దేవేంద్ర. భూస్వామ్య సమాజం స్త్రీని సొంత ఆస్తిగా, వంటింటికే పరిమితంజేసి, జీతంలేని పనిమనిషిగా చేస్తే%ొ% పెట్టుబడిదారీ విధానం స్త్రీ ఉనికినే సరుకుగా మార్చింది. దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగడంతో పాటు వారి 'పని–జీవితం' మధ్య అసమతుల్యత కూడా అంతే వేగంగా పెరుగుతోంది. స్త్రీ పురుషులిద్దరూ ఒకేలాంటి ఉద్యోగం చేస్తున్నా%ొ% ఇంటా బయటా పురుషుని ఉద్యోగానికి, ప్రమోషన్‌కు వున్న ప్రాధాన్యత స్త్రీకి వుండదు. 'ఆర్థిక స్వేచ్ఛ, ఆత్మగౌరవం, స్వంత ఆలోచన, స్వయం నిర్ణయ శక్తి, స్త్రీల ప్రగతికి దోహదం చేస్తాయ'ని యునెస్కో–2002లో ప్రచురించిన 'జెండర్ సెన్సిటివిటీ–ఎ ట్రైనింగ్ మాన్యువల్' నివేదిస్తోంది. కానీ, ఆచరణలో స్త్రీ జీవితం– శ్రమ మధ్య సమతుల్యతలో తీవ్రమైన అంతరం వుంది. ఈ తరం పురుషులు కొందరు ఇంటిపనిలో భార్యకు కొంత సాయం చేసినా, ముఖ్యమైన నిర్ణయాల్లో పురుషులదే పైచేయి. భార్య సంపాదన మీద నియంత్రణ కూడా పురుషులదే. స్త్రీలను పురుషులతో సమానంగా గుర్తించాలని, మానవ సంబంధాలలో మౌలికమైన మార్పులు రావాలని చెబుతూ'లింగభేదం లేకుండా కుటుంబ సభ్యుల మధ్య ఇంటి పనిని సక్రమంగా పంచుకోవడంపై దృష్టి పెట్టండి' అంటారు అక్సోన్ కూల్.భారత్‌లో ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే, పని ప్రదేశంలో ఎంత ఒత్తిడికి గురవుతున్నా, ఇంటి పనిలో ఎలాంటి మినహాయింపు వుండదు. 'ఇంటెడు చాకిరి చేస్తూ/ పిల్లపాపలను కని పెంచుతూ/ ఉద్యోగము చేసి సంపాదిస్తూ/ జీతమంతా భర్త చేతిలో గుమ్మరించి/ బస్సు చార్జీలకై భర్త ముందు/ చేయి చాచి అర్థించిన నాడు–/ సిగ్గుతో ముడుచుకున్న చిరునవ్వును నేను' అంటారు డాక్టర్ వాసా ప్రభావతి. మహిళలు ఉద్యోగం చేయడానికి అంగీకరిస్తున్నప్పటికీ ఇంటి పనిభారం, పిల్లల సంరక్షణ బాధ్యతలను పంచుకోడానికి సగటు భారతీయ కుటుంబాల్లోని పురుషులు సిద్ధపడటంలేదు. ఉద్యోగులైన స్త్రీలు 5.8 గంటల సమయం ఇంటి పని చేయడానికి వెచ్చిస్తుండగా, నిరుద్యోగులైన పురుషులు 3.5 గంటలు, ఉద్యోగులైన పురుషులు 2.7 గంటలు మాత్రమే ఇంటి పని చేస్తున్నారని 'డేటా పాయింట్' ప్రచురించింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ 15–59 సంవత్సరాల వయసు గల స్త్రీ పురుషుల్లో 85 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమై వుంటున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఆడిటింగ్, ఐటీ, మీడియా వంటి రంగాల్లో వున్న మహిళలు వారానికి 55 గంటల కంటే ఎక్కువ సమయం పని చేస్తున్నారు. ఇది వారంలో ఆరు లేదా ఐదు రోజుల పనిని బట్టి ప్రతిరోజూ 9–11 గంటలు పని చేస్తున్నారని అంచనా. సగటు స్త్రీకి శ్రమ–జీవితం మధ్య సమన్వయం కుదరడం లేదు. 'సమస్యంతా అమ్మను అమ్మలా, మనిషిలా ఎలా చూడాలన్నదే/ నేను అమ్మనో బొమ్మనో కాకుండా/ మనిషిగా ఎలా నిలబడాలన్నదే!!' అంటారు. సమాజంలో శ్రామిక బానిసయ్యిందో, మనిషిగా ఎందుకు కాకుండా పోయిందోనని ఆవేదన వ్యక్తం చేస్తారు కవయిత్రి శోభారాణి.ఒక సర్వే ప్రకారంస్త్రీలలో 81.2 శాతం మంది వేతనంలేని గృహ సేవలలో నిమగ్నమై వున్నారు. గృహ నిర్వహణ, పిల్లలు, అనారోగ్యం, వృద్ధుల సంరక్షణ కోసం పురుషుల కంటే పదిరెట్లు ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారని ఆ సర్వే తేల్చింది. 'మహిళలందరూ పని చేస్తారు, కానీ వారందరికీ జీతం లేదు' అంటారు నోబెల్‌ప్రైజ్ గ్రహీత, ఆర్థికవేత్త క్లాడియా గోల్డిన్. శ్రమ, జీవితం%ొ%ఈ రెండిటి మధ్య సమతుల్యత సాధించడంలో మహిళలకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయి. 'స్త్రీ, పురుషులలో వర్క్–లైఫ్ బ్యాలెన్స్ సాధించాలంటే ఇంటి పని విషయంలో పురుషుడు తప్పక సాయపడాలి. ప్రస్తుతం వర్క్ కల్చర్ మారిపోయిన నేపథ్యంలో ఇంటి నుంచి కూడా స్త్రీకి పూర్తి స్వేచ్ఛ లభించాలి' అని ఐఐఎం–అహ్మదాబాద్ ప్రొఫెసర్ సతీశ్ దియోధర్ నివేదిక వెల్లడించింది. స్త్రీల ఆరోగ్యం, వారి ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఆయా సంస్థలు, ప్రభుత్వాలు కొన్ని నిబంధనలను సడలించాలి. ముఖ్యంగా కుటుంబం వారికి బాసటగా నిలవాలి. అప్పుడే సమతుల్యత సాకారమౌతుంది.

# హిజ్బుల్లా డేంజరస్ ఆపరేషన్ ఇజ్రాయెల్ ప్లాన్ ఏంటి?




హిజ్బుల్లా అధినేత హసన్ నస్రల్లా మరణంతో మధ్యప్రాశ్చం రగిలిపోతోంది. ఇజ్రాయెల్ సంబరాలు చేసుకుంటుంటే.. హిజ్బుల్లా, దాని మిత్రపక్షాలు సరికొత్త యుద్ధ వ్యూహాలకు పదను పెడుతున్నారు. తమ నాయకుణ్ని చంపినందుకు ప్రతీకారం తీర్చుకోడానికి హిజ్బుల్లా డేంజరస్ ఆపరేషన్‌కు సిద్ధమయ్యింది. దీని కోసం, ప్రపంచంలో అత్యంత రహస్యమైన, ప్రమాదకరమైన హిజ్బుల్లా 'బ్లాక్ యూనిట్–910'ను రంగంలోకి దించింది. ఇజ్రాయెల్‌కు చెందిన ముసాద్ లాంటిదే ఈ యూనిట్–910. ఇంతకీ, ఈ డేంజరస్ యూనిట్ ఏం చేయబోతోంది..? హిజ్బుల్లా, ఇరాన్, హమాస్‌లు ప్రతీకారం తీర్చుకుంటాయా? శత్రువుల ప్లాన్‌లను ఇజ్రాయెల్ ఎలా ఎదుర్కోనుంది.. ?దెబ్బకు దెబ్బ.. రక్తానికి రక్తం.. ఇదే యుద్ధ నీతి. దానికే లెబనాన్‌లోని హిజ్బుల్లా సిద్ధమయ్యింది. తాజాగా హిజ్బుల్లా హెడ్, హసన్ నస్రల్లాను బాంబులతో పేల్చిసిన ఇజ్రాయెల్‌పై ఇప్పుడు తీవ్రమైన పగతో రగలిపోతుంది హిజ్బుల్లా. ఇటీవల కాలంలో దాదాపు 19 మంది హిజ్బుల్లా లీడర్లను మట్టుబెట్టింది ఇజ్రాయెల్. గతేడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన ఆకస్మిక దాడి తర్వాత జరిగిన పరిణామాలే ఇవన్నీ. అయితే, హమాస్‌కు సపోర్ట్‌గా ఇజ్రాయెల్‌పై దాడి చేయడానికి పలు రాడికల్ గ్రూపులు కూడా రంగంలోకి దిగాయి. అందులో ఒకటే లెబనాన్ కేంద్రంగా పనిచేసే హిజ్బుల్లా. రాడికల్ సంస్థగా ఏర్పడి, లెబనాన్ పార్లమెంట్‌లో బలమైన ప్రాతినిధ్యం పొందే వరకూ ఎదిగిన అత్యంత పవర్ ఫుల్ గ్రూపు. అయితే, తమను 30 ఏళ్లు నడిపించి, ఇంత స్థాయికి తీసుకొచ్చిన నాయకుడు నస్రల్లా ఇప్పుడు లేడు. లెబనాన్‌లో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఇస్లామిక్ ఉద్యమానికి వెన్ను దన్నున్నుగా ఉన్న నస్రల్లా మరణాన్ని హిజ్బుల్లాతో పాటు ఇరాన్ కూడా చాలా సీరియస్‌గా తీసుకుంది. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకోడానికి ఒక డేంజరస్ ప్లాన్ చేసింది. దాని కోసం హిజ్బుల్లా సీక్రెట్ యూనిట్ 910ను రంగంలోకి దించుతోంది.ప్రపంచంలోని అత్యంత రహస్య, ప్రమాదకర యూనిట్లలో ఒకటి హిజ్బుల్లాకు చెందిన బ్లాక్ యూనిట్ 910. నస్రల్లా హత్యకు ప్రతికారంగా ఈ యూనిట్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెలీలు లక్ష్యంగా ఆపరేన్లు షురూ చేసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా, ఒక్క ఇజ్రాయెల్‌లో మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెలీ నాయకుల్ని టార్గెట్ చేస్తూ, కోవర్ట్ ప్లాన్ ప్రారంభించినట్లు సమాచారం. గతంలో ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయేలీలను లక్ష్యంగా చేసుకున్న ఈ షాడో యూనిట్ హిజ్బుల్లా మిలిటెంట్ సంస్థల్లో కోవర్ట్ విభాగంగా పనిచేస్తుంది. గతంలో అమెరికా, ఐరోపా, ఆఫ్రికా, ఆసియాల్లో ఇజ్రాయెల్ వాసులపై పలు దాడులు చేసింది. దాదాపు 32 ఏళ్ల క్రితం కూడా నాటి హిజ్బుల్లా నాయకుడు, నస్రల్లా గురువు అయిన అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన సమయంలోనూ ఈ యూనిట్ ప్రతీకార దాడులకు దిగింది.హిజ్బుల్లాకు షాడో యూనిట్‌గా పనిచేసే అత్యంత రహస్య, ప్రమాదకర యూనిట్లలో దీనిని ఒకటిగా భావిస్తారు. తలాల్ హమియా అలియాస్ అబు జాఫర్ దీనికి నాయకత్తవం వహిస్తున్నాడు. లెబనాన్ బయట హిజ్బుల్లాకు చెందిన రహస్య దాడులన్నింటినీ ఇదే నిర్వహిస్తుంది. ఈ యూనిట్ నేరుగా హిజ్బుల్లా అధినేత హసన్ నస్రల్లాకు రిపోర్ట్ చేసే సంస్థ. ఇది ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌తో కలిసి పనిచేస్తుంది. అలాగే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూపులతో కూడా టచ్‌లో ఉంటుంది. ఈ యూనిట్ చేసిన గత దాడులను బట్టి, చూస్తే చాలా తక్కువ సమయంలోనే భారీగా ప్రతీకార దాడులను ప్రారంభించగల సామర్థ్యం ఉన్న గ్రూపు. అంతర్జాతీయ దాడుల్లో ఆరితేరిన ఈ గ్రూపుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్థానిక షియా నెట్‌వర్క్‌లు, నేర సంస్థల సాయం ఉంటుంది. మరో కంటికి తెలియకుండా పనులు పూర్తి చేయడంలో ఇజ్రాయెల్ సీక్రెట్ ఇంటెలిజెన్స్ ముసాద్ కంటే మించిపోయింది.పాశ్చాత్య దేశాలకు, ముఖ్యంగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పనిచేయడమే యూనిట్ 910 లక్ష్యం. ఈ యూనిట్, మిడిల్ ఈస్ట్‌లోనే కాక ప్రపంచవ్యాప్తంగా అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా సమాచారాన్ని సేకరిస్తుంది. అలాగే, ఇరాన్ పాలనకు వ్యతిరేకులు, ముల్లాల విధానాన్ని వ్యతిరేకించేవారు, ఆయుధాల మద్దతుదారుల కోసం అన్వేషణ సాగిస్తుంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మనీలాండరింగ్ వంటి కార్యకలాపాలతో పాటు ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్‌కు గూఢచారి స్టేషన్‌లుగా పనిచేస్తుంది. దీనికి పలు దేశాల్లో అనేక క్లయింట్ సెల్‌లు కూడా ఉన్నాయి. ఈ డేంజరస్ యూనిట్%ొ% హిజ్బుల్లా, ఇరాన్, అరబ్ విదేశీ ప్రయోజనాలకు ముప్పు కలిగించే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, హత్యలకు పాల్పడుతుంది. దీని ప్రత్యేక ఇంటర్‌లాకింగ్ అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్‌ను అర్థం చేసుకోవడం ఇజ్రాయెల్ ముసాద్, అమెరికా సీఐఏకు కూడా సాధ్యం కాదంటేనే ఇది ఎంత డేంజరస్సో తెలుస్తుంది. ఈ యూనిట్‌కు పలు ఆపరేషనల్ యూనిట్‌లు కూడా ఉంటాయి. ఇవి అడ్మినిస్ట్రేషన్, ఆపరేషన్స్‌లో కలిసి పనిచేస్తుంటాయి.లెబనాన్‌లో కాకుండా ఇతర దేశాల్లో పుట్టిన కుటుంబాల నుండి వచ్చిన వారే ఈ యూనిట్‌లో సభ్యులుగా ఉంటారు. ప్రధానంగా వీళ్లంతా లెబనీస్ షియాల చిన్న చిన్న సమూహాలుగా ఉంటారు. వీరిలో దాదాపు అందరికీ విదేశీ గుర్తింపు పొందిన డాక్యుమెంట్లు ఉంటాయి. వీటి ద్వారా వీళ్లంతా పర్యాటకులగానో లేదంటే, వ్యాపారవేత్తలుగానో.. ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తుంటారు. క్షేత్ర స్థాయిలో భద్రత, రహస్య కార్యకలాపాలు, విధ్వంసక పద్ధతులు, రహస్య ఆపరేషన్లు.. అవసరమైతే, ఏ దేశం నుండి అయినా పారిపోడానికి కావాల్సిన అన్ని వ్యవస్థలను ముందుగానే ఏర్పాటు చేసుకుంటారు. పని ముగించుకొని దేశం దాటడానికి కావాల్సిన అధికారిక అనుమతులను అందించడానికి ఈ యూనిట్‌కు చెందిన బలగాలన్ని సిద్ధంగా ఉంటాయి. దీని కోసం, ఈ యూనిట్‌లో సభ్యులకు ప్రత్యేకంగా, సుదీర్ఘమైన, సంక్లిష్టమైన భద్రతా శిక్షణను కూడా ఇస్తారు. దాదాపు ఆరు సంవత్సరాలు దీనికి సంబంధించిన కఠినమైన ట్రైనింగ్ తీసుకున్న తర్వాతే ఇందులో రహస్య సైనికులుగా మారతారు.ఒక విధంగా, యూనిట్ 910 ఆపరేషన్లలో సక్సెస్ రేటు 90 శాతానికి ఎక్కువగానే ఉంటుందన్నది అంతర్జాతీయ టెర్రరిస్ట్ విశ్లేషణా నివేదికలు చెబుతున్న మాట. ఇలాంటి బలమైన, క్రూరమైన గ్రూపును ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకోడానికి హిజ్బుల్లా ప్రయోగించాలని అనుకుంటుంది. అయితే, నస్రల్లా హత్య తర్వాత యూనిట్ 910 కార్యకలాపాలను ఇప్పుడు ఇరాన్ డైరెక్ట్‌గా ఆపరేట్ చేసే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికే, ఇజ్రాయెల్, యూనిట్ 910 ఎంట్రీని ఊహించింది. అందుకే, ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెలీ నేతలను కూడా అప్రమత్తం చేసినట్లు తెలుస్తోంది. అలాగే, పాశ్చాత్య దేశాలు కూడా యూనిట్ 910 ఏం చేయబోతుందో అనే అంచనాలు వేస్తున్నారు. దీనికి సంబంధించి, ఇజ్రాయెల్ స్వదేశంలోనే కాక విదేశాల్లో కూడా తమ నిఘా సంస్థలను సిద్ధం చేసింది. ఒక వైపు, లెబనాన్‌లోని హిజ్బుల్లాపై యుద్ధం కొనసాగిస్తూనే, అంతర్జాతీయంగా తమ వారిని కాపాడుకోడానికి నానా ప్రయత్నాలూ చేస్తుంది.

# పోక్సో చట్టంలో కొత్త నిబంధనలు




హైదరాబాద్,చిన్న పిల్లలపై లైంగిక దాడుల నిరోధానికి సంబంధించిన పోక్సో చట్టం పరిధిని సుప్రీంకోర్టు మరింతగా విస్తరించింది. పిల్లలకు సంబంధించిన అశ్లీల చిత్రాలను చూసినా, దగ్గర ఉంచుకున్నా, ఇంకొకరికి పంపించినా, ఇటువంటి చిత్రాలు తటస్థ పడినప్పుడు వెంటనే పోలీసులకు తెలియజేయకపోయినా పోక్సో చట్టం కింద అది నేరమే అవుతుందని సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు నిచ్చించి. మద్రాస్ హైకోర్టు ఈ విషయంలో కొద్ది కాలం క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు కొట్టి వేసింది. చెన్నైకి చెందిన ఒక 28 ఏళ్ల వ్యక్తి పిల్లలకు సంబంధించిన రెండు నీలి చిత్రాలను తన ఫోన్‌లో డౌన్ లోడ్ చేసుకున్నట్టు పోలీసులు ఆరోపణ చేయడంతో దీనిపై మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. అయితే, మద్రాస్ హైకోర్టు ఈ కేసును కొట్టి వేయడం జరిగింది. పోక్సో చట్టం సెక్షన్ 15కు సంబంధించిన పరిధిని సుప్రీంకోర్టు మరింత విస్తరిస్తూ, పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన ఏ వ్యవహారమైనా పోక్సో చట్టం కిందకు వస్తుందని తేల్చి చెప్పింది.ఇదివరకు పిల్లలకు సంబంధించిన నీలి చిత్రాలను వాణిజ్య ప్రయోజనాల కోసం తమ వద్ద ఉంచుకున్నవారి మీద మాత్రమే పోక్సో చట్టాన్ని ప్రయోగించడానికి అవకాశం ఉండేది. అయితే, దీన్ని ఇతరులతో పంచుకున్నా, దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేయకపోయినా దీన్ని నేరంగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేయడం జరిగింది. పిల్లల నీలి చిత్రాలను తమ దగ్గర ఉంచుకోవడం, దాచిపెట్టుకోవడమంటే దాన్ని ఇతరులకు పంపించడం, దురుద్దేశాలు కలిగి ఉండ డం, అవసరమైనప్పుడు ఉపయోగించుకోవడం కూడా అవుతుందని సుప్రీం కోర్టు వివరించింది. ఈ రకమైన కొత్త అర్థాలు, వివరణలు, నిర్వచనాల వల్ల పోక్సో చట్టానికి మరింతగా బలం పెరిగింది. పిల్లలపై లైంగిక దాడులను నిరోధించడంతో పాటు, పిల్లల విషయంలో నీలి చిత్రాలను రూపొందించడం వంటి విష సంస్కృతికి అడ్డుకట్ట వేయడానికి కూడా ఇది అవకాశం కల్పిస్తోంది. వీటిని నిరోధించడానికి సాంకేతికపరమైన, వ్యవస్థాపరమైన కఠిన చర్యలు అవసరమని కొద్ది కాలం ఓ రాజ్య సభ కమిటీ కూడా సిఫారసు చేసింది. వీటిని కఠినాతికఠినంగా అమలు చేయాలని కూడా సూచించింది.ఏ చట్టమైనా నేరం చేసినప్పుడు మాత్రమే శిక్ష విధిస్తుంది కానీ, నేరం గురించి ఆలోచించినంత మాత్రాన శిక్షించే అవకాశం లేదు. అయితే, చిన్న పిల్లలకు సంబంధించిన నీలి చిత్రాల విషయంలో మాత్రం సుప్రీం కోర్టు ఇతరత్రా కూడా అనేక విషయాలను పరిగణనలోకి తీసుకుంటోంది. ఇటు వంటి నీలి చిత్రాలను వెంటనే తొలగించకపోయినా, ధ్వంసం చేయకపోయినా, పోలీసులకు ఫిర్యాదు చేయకపోయినా, సదరు వ్యక్తి దాన్ని ఇతరులకు పంపించే ఉద్దేశంలో ఉన్నాడనో, ఇతరులతో పంచుకునే ఉద్దేశంతో ఉన్నాడనో న్యాయస్థానాలు పరోక్షంగా భావించడానికి సెక్షన్ 15(1) అవకాశం కల్పిస్తోంది. దిగువ న్యాయస్థానాలు ఈ చట్టాన్ని లోతుగా అధ్యయనం చేసి అర్థం చేసుకోవాలని, సొంతగా భాష్యాలు చెప్పే ప్రయత్నం చేసి చట్టాన్ని నీరుకార్చకూడదని కూడా సుప్రీంకోర్టు సూచించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పూర్తి స్థాయిలో ఉపయోగించి పిల్లలపై ఎటువంటి సైబర్ నేరాలూ జరగకుండా నిరోధించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. పిల్లల నీలి చిత్రాలు అనే మాటను ఉపయోగించకుండా, పిల్లలపై లైంగిక దాడులకు సంబంధించిన సామగ్రిగానే వీటిని పరిగణించాలని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది.పిల్లల నీలి చిత్రాలను ఎవరు ఎప్పుడు చూసినా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కేంద్ర ప్రభుత్వం కూడా ఆదేశించింది. లైంగిక విజ్ఞానాన్ని పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది. కొద్దిగా సంవత్సరాలుగా పిల్లలపై లైంగిక దాడులు, పిల్లలను లైంగికంగా ఉపయోగించుకోవడం వంటి నేరాలు పెరుగుతున్నాయి. అయితే, ఫిర్యాదు చేయని కేసులు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. లైంగిక దాడులు, లైంగిక వేధింపుల వల్ల పిల్లలు మానసికంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. వారి వ్యక్తిత్వమే కాక, వారి చదువులు, బంధాలు కూడా దెబ్బతినే అవకాశం ఉంది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు,బంధువులు, విద్యావేత్తలు, దర్యాప్తు అధికారులు వెంటనే వీటి విషయంలో స్పందించాల్సిన అవసరం ఉంది. పిల్లలను లైంగిక వేధింపులు, దాడుల నుంచి కాపాడడం సమాజ బాధ్యత, ప్రభుత్వాల విద్యుక్త ధర్మం.

### ఆనంద కన్వెన్షన్‌లో వాటా ఆరోపణలు

హైదరాబాద్,ప్రజా సమస్యలపై పోరాడుతున్న నా పై బురదజల్లే వికృత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి గోబెల్స్ ప్రచారాన్ని ఆశ్రయిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాయత్ సాగర్‌లో ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఆనంద కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు వాటాలు ఉన్నాయంటూ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎలాంటి రుజువులు లేకుండా అనిల్ కుమార్ యాదవ్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. తనకు గోల్కొండ, చార్మినార్‌లో కూడా వాటాలు ఉన్నాయని అంటారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. అబద్ధపు ప్రచారాలు చేస్తున్న అనిల్ కుమార్ యాదవ్‌కు లీగల్ నోటీసు పంపుతున్నా..

# సిట్ విచారణపై తమకు నమ్మకం లేదు

తిరుపతి,తిరుమల లడ్డూ వ్యవహారంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై మాజీ మంత్రి రోజా స్పందిస్తూ..సిట్ విచారణ మొదట నుంచి తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. స్వలాభం కోసం చంద్రబాబు లడ్డూ కల్తీ అని ప్రకటన చేశారు.. సుప్రీం కోర్టు సరిగ్గా విచారణ చేస్తే చంద్రబాబు అబద్దాలు బయటకు వస్తాయని అన్నారు. సీఎం స్థాయిలో ఉండి విచారణ చేయకుండా.. సాక్ష్యాధారాలు లేకుండా లడ్డూపై ప్రకటన చేశారు. జగన్ ఇబ్బంది పెట్టాలనే ఇలా చేశారని పేర్కొన్నారు. మరోవైపు.. సిట్‌ను హడావుడిగా ఏర్పాటు చేశారు.. ఈ సిట్‌పై తమకు నమ్మకం లేదన్నారు. ఇది వరకే చంద్రబాబు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో డీఐజీ స్థాయి అధికారితో సిట్ వల్ల నిజాలు బయటకు రావు.. సిబిఐకి ఇవ్వాలని తాము కోరుతున్నామని చెప్పారు. సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో ఈ విచారణ జరగాలని కోరారు. మరోవైపు.. లడ్డును తినాలా వద్దా అని భక్తులు అనుమానంతో ఉన్నారు.. లడ్డూ తినకుండా భక్తులు వెళ్ళిపోతుండడం తనకు చాలా బాధ వేసిందని చెప్పారు. తాను ఈరోజు తమిళనాడు అలఘర్ ఆలయంలో ఉన్నానని.. తప్పుడు ప్రకటన చేసిన వారికి శిక్ష పడాలని ఇక్కడ దేవుడుని వేడుకున్నానని రోజా అన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుడ్ని వివాదాల్లో తీసుకుని రాకండని ఎంత చెప్పినా వినలేదు.. కేసు పెట్టకుండా, విచారణ జరపకుండా చంద్రబాబు మాట్లాడాడని అన్నారు. నాటుసారా తాగినా వ్యక్తి మాట్లాడినట్లు సీఎంగా హోదాలో ఉంటూ అసత్యాలు మాట్లాడరని చెప్పారు. సుప్రీంకోర్టు సరైనా విధంగా ప్రశ్నించింది? దేవుడే సుప్రీంకోర్టుతో మాటలు పలికించారు.. నిజం ఎప్పటికి గెలుస్తుంది.. తప్పు చేయలేదు కాబట్టే ధైర్యంగా తాము విచారణ కోరామన్నారు. స్వామి వారి వైభవాన్ని తగ్గించే విధంగా చంద్రబాబు, పవన్ మాట్లాడారు.. బాబు, పవన్‌లను హిందువులందరూ ఛీ కొడుతున్నారని ఆరోపించారు.

# చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ చేయాలి

అమరావతి,టీటీడీ లడ్డూ వ్యవహారానికి సంబంధించి సుప్రీం కోర్టు విచారణలో వాస్తవాలు బయటకు వస్తున్నాయని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఆరోపణలు జరిగాయన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న సీఎం చేసిన వ్యాఖ్యలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు తరపున న్యాయవాదులు ఆ నెయ్యి ట్యాంకర్లు వాడలేదని కోర్టులో చెప్పారన్నారు. శ్రీవారి భక్తులు కల్తీ ఆరోపణలు చేసినప్పటి నుంచి ఆవేదనగా ఉన్నారన్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని విమర్శించారు. సిట్ వేయాల్సిన అవసరం ఏంటి, సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని సుప్రీం కోర్టు ప్రశ్నించిందన్నారు. మూడో తారీఖున జరిగే విచారణలో నిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. తిరుమల శ్రీవారితో రాజకీయాలు చేయవద్దని చంద్రబాబును కోరుతున్నానన్నారు. సుప్రీం విచారణ ద్వారా అనేక అనుమానాలు తొలిగాయని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా.. తిరుమల స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గు తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో ఇవాళ (సోమవారం) విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది.

# కొత్త ట్విస్ట్..

విజయవాడ,ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. జెత్వానీ ఐఫోన్లను తెరిపించేందుకు ఆమె సన్నిహితుడిపై మరో తప్పుడు కేసు పెట్టినట్లుగా తెలిసింది.ఈ ఏడాది ఫిబ్రవరి 3వ తేదీన కాదంబరి జెత్వానీ, ఆమె తల్లిదండ్రులను ముంబై నుంచి తీసిన తర్వాత 4వ తేదీన విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. దీనితో 10 నుంచి 14వ తేదీ వరకు పోలీసు కస్టడీకి న్యాయస్థానం అనుమతించబడింది. కాదంబరి జెత్వానీని అరెస్టు చేసిన సమయంలో ఆమెకు సంబంధించిన ఐదు ఐఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఉన్న ఆధారాలను తుడిచివేయడానికి పాస్‌వర్డ్‌లు చెప్పాలని ఆమెపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చారు. అయితే ఆమె ఆ వివరాలు వెల్లడించలేదు. ఎంత ఒత్తిడి చేసినా ఆమె వర్డ్‌లు చెప్పడం లేదన్న పాస్వు కుక్కల విద్యాసాగర్‌కు చేరారు.అప్పుడు కాదంబరి జెత్వానీకి ఢిల్లీకి చెందిన అమిత్ సింగ్ అనే వ్యక్తితో మంచి పరిచయాలు ఉన్నాయి. దీంతో ఎలాంటి ఆధారం లేకుండా అమిత్ సింగ్‌ను ఢిల్లీ నుంచి తీసుకొస్తే వివాదం రేగుతుందని భావించిన పోలీసులు మరో స్కెచ్ వేశారు. ఇందులో భాగంగా ఈ 11న బెజవాడలోని నారా చంద్రబాబు నాయుడు నెల కాలనీలో ఒక స్పా ప్రదేశం సోదాలు చేశారు. అక్కడ వ్యభిచారం జరుగుతోందంటూ మణిపూర్‌కు చెందిన కొందరు యువతపై కేసు నమోదు చేశారు.అందులో స్పా సెంటర్ నిర్వాహకురాలు తమాంగ్(మణిపూర్)ను ఏ 1గా చేర్చారు. విటుడిగా కనిపించారు ఏ 2గా అమిత్ సింగ్‌ను ఇరికించారు. అతను ఢిల్లీ నుంచి ఇక్కడకు మహిళలను అందించిన యోగాలను నమోదు చేశారు. ఈ తప్పుడు కేసును అడ్డుపెట్టుకుని అమిత్‌ను అరెస్టు చేసేందుకు ఆఘమేఘాలపై నలుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేశారు.

# శరన్నవరాత్రికి సిద్ధమైన బాసర

బాసర,చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ సరస్వతీ ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నది. వచ్చే నెల 3 నుంచి 12 వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున అక్షర శ్రీకర పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా పలు సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు తొమ్మిది రూపాలలో భక్తులకు దర్శనమిస్తారు. మొదటి రోజైన అక్టోబర్ 3న శైలపుత్రిగా, రెండో రోజు బ్రహ్మచారిణి, మూడో రోజు చంద్రగంట, నాలుగో రోజైన అక్టోబర్ 6న కూష్మాండ అవతారం, ఐదో రోజు స్కందమాత, ఆరో రోజు కాత్యాయని అవతారం, ఏడో రోజు కాళరాత్రి అలంకారం, ఎనిమిదో రోజు మహా గౌరీ, తొమ్మిదో రోజు సిద్ధ ధాత్రి అలంకారం భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ తొమ్మిది రోజులూ ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు ఒక్కో నైవేద్యాన్ని సమర్పిస్తారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవానలు పురస్కరించుకుని పలు ఆర్జిత సేవలు రద్దు చేశారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# మోస్ట్ పవర్‌ఫుల్ స్పై ఏజెన్సీ మొసాద్

సెంట్రల్ డెస్క్:ఇజ్రాయెల్‌తో గేమ్స్ ఆడే యత్నం చేసే ఎవ్వరైనా సరే.. మొసాద్ నుంచి తప్పించుకోలేరు. బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ జేమ్స్ బాండ్-007 అందరికీ తెలుసు. కానీ, ఇజ్రాయెట్ సీక్రెట్ స్పై మొసాద్ గురించి తక్కువ మందికే తెలుసు. మిడిల్ ఈస్ట్‌లో తీవ్రవాద గ్రూపులకు, పాశ్చాత్య దేశాల్లో ఇజ్రాయెల్ కోవర్టులకు మొసాద్ పేరు వింటేనే ముచ్చెమటలు పట్టేస్తాయి.అవును, ప్రపంచంలోనే అత్యంత పవర్ ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీగా మొసాద్ పేరుగాంచింది. ఇజ్రాయిల్ పొలిటికల్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌గా 1947లో ఏర్పడిన ఈ స్పై ఏజెన్సీ.. ఇప్పుడు ఇజ్రాయెల్ చేసే యుద్ధాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

పేజర్లు, వాకీటాకీల పేల్చి వేత

.సెప్టెంబర్ 17న లెబనాన్‌లోని హిజ్బుల్లా తీవ్రవాదులు వాడుతున్న పేజర్లు వేల సంఖ్యలో పేలిపోయాయి. హిజ్బుల్లా టెక్స్ట్ మెసేజ్‌ల కోసం వాడే ఈ పేజర్లు లెబనాన్ వ్యాప్తంగా ఏకకాలంలోనే పేలిపోయాయి. బీరుట్‌లో ఈ పేలుళ్ల తీవ్రత ఎక్కువగా ఉంది. లెబనాన్ వ్యాప్తంగా వేల సంఖ్యలో పేజర్లు పేలిపోవడం ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ పేలుళ్లలో చిన్నారులతో సహా 12 మంది చనిపోయారు. దాదాపు మూడు వేల మందికి పైగా గాయపడ్డారు.ఇది ఎలా జరిగిందో అర్థం చేసుకొని, తేరుకునే లోపే, లెబనాన్ బీరుట్‌తో పాటు దక్షిణ లెబనాన్‌లో భారీ సంఖ్యలో వాకీ-టాకీలు కూడా పేలడం మొదలయ్యింది.హఠాత్తుగా ప్రారంభమై.. సెప్టెంబర్ 18న జరిగిన వాకీ-టాకీ పేలుళ్లలో 20 మంది చనిపోగా, దాదాపు 500 మందికి పైగా గాయపడ్డారు.ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ గ్రూపు హిజ్బుల్లాపై హఠాత్తుగా ప్రారంభమైన ఈ సీక్రెట్ దాడులు అంతే సాధారణంగా ముగిశాయి. ఎవరు చేశారు. ఎందుకు చేశారన్నది అందరికీ తెలిసిన విషయమూ అయినా.. దీనికి పూర్తిస్థాయిలో ఆధారాలు లేవు. అయితే, ఈ దాడికి సంబంధించి అందరి చూపులు మాత్రం ఇజ్రాయెల్ పైకే మళ్లాయి.ఎందుకంటే, ఆ దేశం వాడే సీక్రెట్ హైటెక్ టెక్నాలజీ అలాంటిది. అంతకుమించి, ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీల సామర్థ్యం మరో లెవల్‌లో ఉంటుంది. అందులోనూ, మొసాద్ అంటేనే ఇలాంటి ఆపరేషన్లకు పెట్టింది పేరు.అమెరికా సీఐఏ కూడా మొసాద్‌ను చూసి నేర్చుకోవాలనే విధంగా ఆ ఏజెన్సీ కామ్‌గా పని కానిచ్చేస్తుంది.1996 గాజాలో.. ది ఇంజినీర్ ఆపరేషన్..ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మొసాద్‌కు ఇలాంటి పనుల్లో ఆరితేరింది. 1996లో గాజాలో "ది ఇంజనీర్" అనే పేరుతో ఫేమస్ అయిన, హమాస్ మాస్టర్ బాంబ్ మేకర్, యాహ్యా అయ్యాష్‌ను హతమార్చడానికి సరిగ్గా ఇలాంటి వ్యూహాన్నే మొసాద్ అమలు చేసింది.రహస్యంగా పేలుడు పదార్థాలతో అమర్చిన మొబైల్ ఫోన్‌ను ఈ ఆపరేషన్‌లో ఉపయోగించారు. అలాగే, 1972లోనూ మొసాద్ సీక్రెట్ టీమ్ ఇదే తరహాలో పాలస్తీనా లిబరేషన్ కార్యకర్త మహమూద్ హంషారీని హత్య చేశారు. మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో 11 మంది ఇజ్రాయెల్ అథ్లెట్లను చంపినందుకు ప్రతీకారం తీర్చుకోవడంలో భాగంగా, పారిస్‌లోని తన అపార్ట్‌మెంట్‌లో హంషారీ ఉపయోగించిన ఫోన్‌కు మొసాద్ స్పైలు రిగ్గింగ్ చేశారు. హంషారీ ఫోన్ లేపగానే రిమోట్‌తో ఫోన్‌లో దాచి ఉంచిన పేలుడు పదార్థాలను పేల్చేశారుతొలి రిమోట్ ఆపరేషన్ వ్రాత్ ఆఫ్ గాడ్, బేనెట్ అని దీనికి పేరు. ఇక, అదే ఏడాది, పాలస్తీనా లిబరేషన్ ప్రతినిథి, బస్సమ్ అబు షరీఫ్‌ను బీరూట్‌లో పుస్తకంలో అమర్చిన బాంబ్‌తో మొసాద్ పేల్చేసింది. మొసాద్ పనితనానికి ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు ఉన్నాయి.హమాస్ అగ్ర కమాండర్ ఇంట్లోనే..అంచనాలకందని వ్యూహాలను అమలు చేసి, విదేశాల్లోని ప్రత్యర్థులను మట్టుబెట్టడంలో మొసాద్ ఆరితేరింది. లెబనాన్ పేజర్ దాడులకు ముందు, కొద్ది నెలల కిందటే పాలస్తీనా సాయుధ మిలిటెంట్ సంస్థ హమాస్ అగ్ర కమాండర్ ఇస్మాయిల్ హనియే, ఇరాన్ పర్యటనలో ఉండగా.. ఆయన ఉండే ఇంట్లో బాంబు పేల్చి హతమార్చిందీ మొసాద్ ఏజెన్సీనే.ఈ చర్య తర్వాతే ఇరాన్, హిజ్బుల్లాకూ.. ఇజ్రాయెల్‌కు మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. అది, లెబనాన్‌లో పేజర్లు పేలడానికి, తర్వాత ఇజ్రాయెల్ క్షిపణి దాడులు చేయడానికి కారణం అయ్యింది.టాప్ మోస్ట్ స్పై ఏజెన్సీగా మొసాద్..సుమారు మూడు బిలియన్ డాలర్ల వార్షిక బడ్జెట్‌తో, ఏడు వేల మంది సిబ్బందితో అమెరికన్ సీఐఏ తర్వాత పాశ్చాత్య ప్రపంచంలో రెండో అతిపెద్ద గూఢచర్య సంస్థ మొసాద్. అందుకే, ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన వారిలో మొసాద్ చీఫ్ ఒకరిగా ఉంటారు.ప్రస్తుతం, మొసాద్ డైరెక్టర్‌గా 'డాడీ' అనే నిక్ నేమ్ ఉన్న డేవిడ్ బర్నియా ఉన్నారు. జూన్ 2021లో యోస్సీ కోహెన్ నుండి డాడీ బాధ్యతలు స్వీకరించారు. ఇక, మొసాద్ స్పై మాస్టర్లలో మొత్తం 13 మంది పురుషులు కాగా, ఇటీవలి కాలంలో ఏజెన్సీలో కొత్త ఒరవడి వచ్చింది. మొసాద్‌కు వెబ్‌సైట్ ఉంది. మొసాద్ రిక్రూటింగ్‌లో సాయం చేయడానికి ఫేస్‌బుక్ పేజీని కూడా నిర్వహిస్తుంది.

# స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల ఆందోళన

హన్మకొండ, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్, ఇతర సమస్యలపై ఓరుగల్లు విద్యార్థులు నడుం బిగించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద ధర్నాకు దిగారు. ముఖ్యమంత్రి గారు.. మా విద్యా శాఖ మంత్రి ఎవరు? మా విద్యార్థుల సమస్యలు కనిపించడం లేదా అంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూ నిరసనలు తెలిపారు. పేదల ఇండ్లు కూలగొట్టడంలో ఉన్న శ్రద్ధ.. మా స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయడంలో లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విద్యార్థులు ప్రశ్నించారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని హన్మకొండ కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు యత్నించారు.

# ప్రభుత్వ శాఖల రచ్చ... హైడ్రాకు తెస్తున్న మచ్చ




హైదరాబాద్,కేవలం చిత్తశుద్ధి ప్రదర్శిస్తే సరిపోదు ఆచరణలోనూ ఆదర్శవంతంగా ఉండాలి చేసేది మంచి పనే కదా అని అత్యుత్సాహం ప్రదర్శిస్తే చివరకు మిగిలేది కష్టనిష్టూరాలే! ఇది సరిగ్గా అతికినట్టు సరిపోతుంది నేడు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఆపరేషన్ మూసీ కార్యాచరణ! ఎంతో ముందు చూపుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళనతో పాటు ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడానికి పెద్దఎత్తున ఆక్రమణల తొలగింపులు, కట్టడాల కూల్చివేతలను ప్రారంభించారు. దీర్ఘకాలిక లక్ష్యంతో సాగాల్సిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని సమర సన్నాహాలతో చేస్తున్నట్టు యంత్రాంగం కదలడంతో అసలు సమస్య మొదలైంది. కేవలం ఆయా చెరువుల పరిరక్షణకు హైడ్రా ఆధ్వర్యంలో జరుగుతున్న భవనాల కూల్చివేతలు తొలుత మన్ననలను అందుకున్నాయనే చెప్పాలి. అయితే, అదే సమయంలో ఆపరేషన్ మూసీ పేరుతో రివర్‌ఫ్రంట్ సుందరీకరణ పేరుతో మరో ప్రణాళికను కూడా ప్రభుత్వం చేపట్టింది.ఇదిగో ఇక్కడి నుంచే సమస్య జఠిలమైంది.ప్రభుత్వమంటే అనేక శాఖల సమాహారం. చేతికి అయిదువేళ్లు అలంకారం కాదుఅవన్నీ అసంకల్పిత ప్రతీకార చర్య వలె ఒకే పనిని సంయుక్తంగా ఒక పద్ధతి ప్రకారం యధాశక్తితో చేస్తాయి. ఇది సర్వసామాన్య ప్రాకృతిక వ్యవహారం. అయితే, ప్రభుత్వ శాఖలు అదే సమీకరణతో పనిచేయక పోవడం వల్లే సామాజిక సమస్యలు ఉత్పన్నమయ్యేది. ఏ సామాజికవేత్తను కదిలించినా ఇదే సమాధానం వస్తుంది.మరి ప్రభుత్వ శాఖలు అంతే సమన్వయంతో ఎందుకు పనిచేయలేకపోతున్నాయి? ఒకే ఒక సమాధానం వస్తుంది%ౌ% కొందరు అధికారుల వ్యక్తిగత, సంకుచిత, స్వార్థపూరిత చర్యల వల్లే! ఎలాగంటే, హైడ్రాను మరింత సమర్థంగా పనిచేయాలన్న సంకల్పంతో ఆయా ప్రభుత్వ శాఖలను ఆ సంస్థ పరిధిలోకి తీసుకువచ్చి సమన్వయంతో పనిచేయాలని చెప్పింది ప్రభుత్వం. సరిగ్గా ఇక్కడి నుంచే మొదలయ్యాయి అధికార గణంలో వ్యక్తిగత భేషజాలు!హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఇవ్వలేదు. దానికి అప్పగించిన పని ఆయా శాఖల సమాచారం, సమన్వయంతో ఆయా చెరువుల పరిధిలో ఆక్రమణలను అధికారిక మ్యాపుల ప్రకారం పరిరక్షించడమే. ఇందుకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించడమే. అయితే, మానవతా దృక్పథంతో ఇక్కడ కూడా హైడ్రా వ్యవహరించింది. కేవలం నిర్మాణంలో ఉన్న నివాస గృహ సముదాయాలనే కూల్చింది%ౌ% కూలుస్తోంది.అదేవిధంగా, ఆయా ప్రాంతాల్లో కబ్జా చేసి తాత్కాలిక నిర్మాణాలలో వాణిజ్య కార్యక్రమాలు చేస్తున్న వాటిని కూడా తొలగించింది. ఎన్ కన్వెన్షన్‌తో ఇది మొదలై చాలా సాఫీగా సాగుతోంది.రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యవహారాన్ని గమనించిన సమాజం మొత్తం హైడ్రా యాక్టివిటీని స్వాగతించింది. పైగా జిల్లాల్లో కూడా హైడ్రా వ్యవస్థలు ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు పెరిగాయంటే, వాస్తవంగా హైడ్రా చేపట్టిన చర్యలకు ఆమోదించినట్టే కదా!ఈ దశలో న్యాయస్థానాలు కల్పించుకున్నా, నిబంధనలను అనసరించి వ్యవహరించాలని మాత్రమే హైడ్రాకు సూచించడం గమనార్హం. పైగా దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా ప్రభుత్వ స్థలాలు, చెరువులు, జనసామాన్యానికి ఇబ్బంది కలిగించే భవనాలను నిర్దాక్షిణ్యంగా బుల్‌డోజర్లు కూల్చివేయవచ్చునని స్పష్టం చేసింది కూడా! అంటే, రాష్ట్రంలో హైడ్రా గీత దాటలేదనే కదా అర్థం!ఇక ఆపరేషన్ మూసీ వ్యవహారానికి వస్తే, ఏళ్ల తరబడి కళ్లు మూసుకుని వ్యవహరించిన ఆయా శాఖలు హైడ్రాకు వస్తున్న మంచి పేరుతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ఆయా శాఖల ఉన్నతాధికారగణం కూడా ఈర్ష్యతో రగిలిపోయినట్టు అర్థమవుతోంది. ఎందుకంటే, ఎన్నో ఏళ్లుగా మూసీ నదీ గర్భంలో కూడా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఒక్కసారిగా కళు తిరిగే స్థాయిలో నోటీసుల మీద నోటీసులు పంపించారు.యాభై ఏళ్లకు పైగా ఆయా శాఖల పాపాలే కదా నేటి నదీ గర్భంలో కట్టడాలు! ఏమాత్రం ప్రణాళిక, ముందస్తు వ్యూహం లేకుండా విరుచుకుపడ్డారు. అసలు మూసీ నది పరిధి ఎక్కడ, ఎంత వరకూ ఉందో తెలియజెబుతూ బోర్డులు ఏర్పాటు చేయాలి. ఆ తర్వాత ఆయా సరిహద్దుల పరిధిలో ఉన్న నివాస గృహాల వారికి నచ్చజెప్పాలి. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎక్కడ ఇస్తున్నదీ వివరించాలి. బఫర్‌జోన్ పరిధిలో పట్టాదారులు ఉంటే వారికి ఏవిధంగా ఎంత నష్టపరిహారం ఇస్తున్నదీ తెలియజేయాలి. సంప్రదించి, సమాధాన పరిచి, సంతృప్తి చెందిన వారిని నెమ్మదిగా తరలించాలి. వాస్తవానికి ఇవేమీ లేకుండానే ఆయా శాఖల అధికారులు వ్యవహరించారు.హైడ్రా కంటే వేగంగా తామూ ఖాళీ చేయించగలమని ప్రభుత్వ పెద్దల ముందు సామాన్య భాషలో చెప్పాలంటే, ఫోజు కొట్టడానికే ఆపరేషన్ మూసీలో అధికారులు వ్యవహరించారన్న అపప్రథ వచ్చింది.చేతులు కాలాలక ఆకులు పట్టుకున్న చందంగా హడావుడిగా నష్టపరిహారం గురించి, ప్రత్యామ్నాయ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు గురించి ఎంత చెప్పినా బాధితులను ఊరడించలేకపోయారన్నది వాస్తవం.వాస్తవానికి మూసీ సుందరీకరణ వల్ల నగరాభివృద్ధి చెంది ఉపాధి, వ్యాపారాలు పెరుగుతాయన్నది నిజం. ట్రాఫిక్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయి. పర్యాటక రంగం అద్భుతంగా రాణిస్తుంది. కాని, కష్టనష్టాలతో సామాన్యుడి శాపనార్థాలతో అవన్నీ ఎలా సాధించడం సాధ్యం?! ప్రభుత్వ పెద్దలు కాని, ఆయా అఖిల భారత సర్వీసు అధికారులు కాని ఈ విషయంలో ఏమాత్రం చొరవ చూపలేకపోయారు. ప్రభుత్వ పెద్దల ఆజ్ఞలను శిరసావహించడమే మహాభాగ్యం అన్నట్టు వ్యవహరించారు. పైగా, హైడ్రాకు వచ్చిన మంచి పేరుతో మరింత రగిలిపోయారు. తమకు దక్కాల్సిన గౌరవమర్యాదలు ఎవరో లాక్కుపోతున్నట్టు సంకుచితంగా వ్యవహరించారు. ఫలితమే ఆపరేషన్ మూసీ విషాదం!ప్రకృతి పరిరక్షణ ఎంతో అవసరం%ౌ% అది అందరి బాధ్యత కూడా! అదే సమయంలో దానితో ముడిపడి ఉన్న మానవ జీవితాల్ని చిందరవందర చేయకుండా జాగ్రత్త వహించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వ పెద్దలది, ఆయా శాఖల ఉన్నతాధికారులది కూడా అని సమాజికవేత్తలు సూచిస్తున్నారు. ఇంతకాలం అక్కడ నివసిస్తున్న సామాన్యులకు ఏ చిన్న సదుపాయం కావాలన్నా కరెన్సీతో మాట్లాడిన ఆయా శాఖలు ఇప్పుడు మహోగ్రంగా మూసీ ముంచెత్తినట్టు వ్యవహరించి అర్ధరాత్రి తొలగింపు కార్యక్రమాలు చేపట్టడమే దారుణాతిదారుణం. ఇందులో హైడ్రాకు ఇసుమంతైనా సంబంధం ఉందా? కేవలం రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల వైపరీత్యం తప్ప?!

# సింగరేణి కార్మిక సంఘాల్లో నాయకత్వ సంక్షోభం!



మంచిర్యాల : సింగరేణి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ%ౌ% సుమారు 40 వేలకు పైగా కార్మికులు బొగ్గు గనుల్లో పనిచేస్తూ ఉంటారు. నిరంతం పనిలో నిమగ్నమయ్యే కార్మికులకు, యాజమాన్యం మధ్య వారాధిగా సంఘాలు పనిచేస్తుంటాయి. అలాంటి సంఘాలకు పదేళ్ల కిందట ఉద్యోగ విరమణ చేసిన కార్మికులే నాయకత్వం బాధ్యత వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు జరిగే ఎన్నికల్లో గుర్తింపు సంఘాన్ని కార్మికులు ఎన్నుకుంటారు. ఈ ఎన్నికల ద్వారా ప్రాధాన్యత సంఘం కూడా నిర్ణయించబడుతుంది.ప్రస్తుతం గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసీ, ప్రాతినిధ్యం సంఘంగా ఐఎన్‌టీయూసీ ఉంది. అయితే ముప్పయి ఏళ్లుగా ద్వితీయ శ్రేణి నాయకులను ఎదగనివ్వకపోవడంతో కొత్త నాయకత్వం కొరవడింది. దీంతో రిటైర్డు అయిన కార్మికులే సంఘాలకు నాయకత్వం బాధ్యత వహిస్తున్నారు. రాష్ట్ర రాజధానిలో ఉంటూ ఇక్కడ సంఘాలు నడిపించడంతో కార్మికులకు సరైన న్యాయం జరగడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దాదాపు అన్ని సంఘాలు రాజకీయపార్టీ నీడలోనే మనుగడ సాగిస్తుంటాయి. ఆ పార్టీల రాజకీయ అవసరాలకు సంఘాలను ఉపయోగించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల సింగరేణిలో రాజకీయ జోక్యం రానురాను పెరిగిపోతోందన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సింగరేణిలో పనిచేసే కార్మికులను నేతలుగా తయారు చేయడంలో కీలకపాత్ర వహించాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

ఎదగని ద్వితీయ శ్రేణి నేతలు

సింగరేణిలో పదకొండు గనులు ఉన్నాయి. సింగరేణి మొత్తానికి ఒక గుర్తింపు సంఘం, అలాగే ప్రాధాన్యం సంఘం ఉంటాయి. ప్రస్తుతం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అనుబంధం కార్మిక సంఘం. ఏరియాను బట్టీ ప్రాధాన్యత సంఘం మారుతుంది. ఏరియా వారీగా ఉన్న సంఘాలకు నాయకత్వం వహిస్తున్న నేతలు ఎదగకపోవడంతో సింగరేణి కార్మిక సంఘానికి నాయకులు కొరత వెంటాడుతోంది. దీంతో కార్మిక సంఘాల్లో నాయకత్వం సంక్షోభం తలెత్తుతోంది. పదేళ్ల కింద రిటైర్డు అయ్యే వారే ఇప్పటికీ సంఘ నేతలుగా చలామణి అవుతున్నారు.సింగరేణిలో పద కొండు గనుల్లో ఉన్న సంఘ నేతలు వీరి అడుగు జాడల్లోనే నడుచుకోవాల్సి ఉంటుంది. సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికుల సమస్యలు, అలాగే నూతన చట్టాలు, సమకాలిన సామాజిక పరిస్థితులపై అవగాహన ఉన్ననాయకులు కొరవడడంతో రిటైర్డు కార్మికులు నాయకత్వంలో సంఘాలు కొనసాగుతున్నాయి. గత ముప్పయి ఏళ్లుగా ఉన్న నాయకులే ఇంకా సంఘాలకు బాధ్యులుగా ఉంటున్నారు. వయస్సు రీత్యా వారు గనుల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోలేకపోతున్నారు. అలాగే ఏ కార్మికుడికి సమస్య వచ్చినా, గనుల్లో ప్రమాదాలు జరిగినా క్షేత్ర స్థాయిలో పరిశీలించే పరిస్థితి లేకపోతోంది. దీంతో యాజమాన్యం నిర్లక్ష్యమా? ప్రమాదామా? అనేది నిర్ధారించి పరిస్థితులు కానరావడం లేదని కార్మికులు అంటున్నారు. కాలానుగుణంగా సమస్యలు కూడా మారుతుంటాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమకాలిన సమస్యలు, పరిస్థితులు, అలాగే బొగ్గుకు ఉండే ధరలు, డిమాండ్ తెలుసుకునేలా నాయకత్వం అప్‌డేట్ కావాల్సి ఉంటోంది.

క్షేత్ర స్థాయి పర్యటన కరువు

సింగరేణి సంస్థలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ సంఘాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నాయకులు వయసు మీరిన నేపథ్యంలో చురుగ్గా కార్యకలాపాలు సాగించలేకపోతున్నారు. హైదరాబాద్ నుండి కార్యకలాపాలు సాగిస్తున్నారు. తప్ప క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని కార్మికుల్లో ఒక చర్చ ఉంది. క్షేత్ర స్థాయిలో తరచూ వెళ్లకపోతే కార్మికుల సాధకబాధకలు తెలియని పరిస్థితి. అలాంటప్పుడు కార్మికులకు న్యాయం జరిగే పరిస్థితి ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఐఎన్‌టీయూసీలో మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు స్థానంలో జనక్ ప్రసాద్ నాయకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం కనీస వేతనాల అడ్వైజరీ కమిటీ చైర్మన్ కూడా ఐఎన్ టీయూసీ నాయకుడు జనక్ ప్రసాద్ వహిస్తున్నారు. గుర్తింపు పొందిన సంఘమైన ఏఐటీయూసీ నుండి వాసిరెడ్డి సీతారామయ్య నాయకత్వం వహిస్తున్నారు. హెచ్‌ఎంఎస్ నుండి రియాజ్ అహ్మద్, బీఎంఎస్ నుండి గతంలో పులి రాజారెడ్డి ప్రస్తుతం యాదగిరి సత్తయ్య, సీఐటీయూ నుండి తుమ్మల రాజిరెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. వీరిలో చాలా మంది ఉద్యోగ విరమణ పొందిన కార్మికులే. దీనివల్ల ఇటు కార్మికుల సాధకబాధకలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం సాధ్యపడదు.

కరపత్రాల పంపిణీకి పరిమితమైన ఏరియా నాయకులు

కరపత్రాల పంపిణీకి, సమాచారం ఇవ్వడానికి మాత్రమే ఏరియా సంఘ నాయకులు పరిమితమవుతున్నారని విమర్శలు ఉన్నాయి. అయినా ఏ సంఘం కూడా పట్టించుకోవడం లేదు. ద్వితీయ శ్రేణి నాయకులు ఎదిగేలా తయారు చేయడంలో సంఘ నేతలు, ఆయా అనుబంధం రాజకీయ పార్టీలు విఫలమవుతున్నాయి. దశాబ్దాలుగా సింగరేణిలో నాయకత్వం వహించిన కార్మిక సంఘాల నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులను ఎదగకుండా, గుర్తింపు రాకుండా అణగదొక్కేవారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కార్మికుల్లో కూడా చదువుకున్న వారి సంఖ్య కూడా పెరిగింది. తమకు అప్పగించిన బాధ్యత నెరవేర్చగల సమర్థత ఉన్న నాయకులు కూడా లేకపోలేదు. కానీ అలాంటి వారిని సంఘ నేతలుగా ఎందుకు తయారు చేయడం లేదో అంతుపట్టడం లేదని పలువురు కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

రాజకీయపార్టీ నీడలో

%ప్రధానంగా కార్మిక సంఘాలన్నీ ఒక రాజకీయపార్టీ నీడలో నడుస్తున్నాయి. ఆయా పార్టీ నాయకత్వం సూచనల మేరకు సంఘ నేతలు కూడా పయనిస్తున్నారు. ప్రస్తుతం గుర్తింపు పొందిన సంఘం ఏఐటీయూసీ సీపీఐకి అనుబంధ కార్మిక సంఘం. అలాగే ప్రాధాన్యత సంఘంగా ఉన్న ఐఎన్‌టీయూసీ కాంగ్రెస్‌కు అనుబంధ సంఘం. సీఐటీయూ సీపీఎం అనుబంధ కార్మిక సంఘం. ఇక్కడ ఉన్న సంఘ నేతలందరూ ఆయా పార్టీలతో అనుబంధం ఉన్నవారు.

# భారతీయ తత్వశాస్త్రంలో అనేక విషయాలు

గుంటూరు, భారతతత్వ శాస్త్రంలో లౌకిక, అలౌకిక అంశాలు చాలా ఉన్నాయని భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. మన ఉపనిషత్తులలో ఎన్నో మంచి అంశాలు ఉన్నాయని వివరించారు. స్వామి వివేకానంద అమెరికాలో చేసిన ప్రసంగంలోని అంశాలు ఉపనిషత్తుల్లో నుంచి తీసుకున్నవేనని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.గుణం లేని వారు కులం పేరు, మానవత్వం లేని వారు మతం పేరు, పసలేని వారు ప్రాంతం పేరు ఎత్తుతారనే గుర్రం జాషువా మాటలు ఈ సందర్భంగా ప్రస్తావించాలని అన్నారు. చైతన్యం విషయంలో భారత ఉప ఖండం ప్రపంచంలోని చాలా దేశాల కంటే ముందంజలో ఉందని తెలిపారు. కాస్మాలజీ, మెటా ఫిజిక్స్ వంటి శాస్త్రాలు కూడా మన తత్వాల్లో ఉన్నాయని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు, ఆది శంకరాచార్యులు తాత్వికతను ప్రముఖంగా చెప్పారని గుర్తుచేశారు. వేమన శతకం చదివితే అద్భుతమైన ప్రాపంచిక చింతన అలవడుతుందని తెలిపారు. ఇటీవలి కాలంలో జిడ్డు కృష్ణమూర్తి, సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారత తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన వారు కొత్త సచ్చిదానంద మూర్తి గురించి వింటున్నామని అన్నారు. ముగ్గురు తెలుగువారు కావటం మన అదృష్టమని చెప్పారు. విజ్ఞానం సముపార్జించాలి.. ఇతరులతో పంచుకోవాలి.. అందులోనే ఆనందం ఉంటుందని చెప్పారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లు మన తత్వశాస్త్రం పరిష్కారాలను చూపించగలదని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి అన్ని స్థాయిల్లో భారతీయ తత్వచింతనను అలవాటు చేసుకోవాలని సూచించారు.

# ఏపి వరదసాయానికి అందుతున్న విరాళాలు

అమరావతి,వరద బాధితుల కోసం విరాళాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. బాధితులను ఆదుకునేందుకు మరికొంతమంది ప్రముఖులు ముందుకొచ్చారు. సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి ప్రముఖులు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ (ఐసీఎమ్‌ఏ) ప్రతినిధులు రూ.50 లక్షల విరాళం అందజేశారు. అనంతపురానికి చెందిన కేఎమ్ షకీల్ షఫీ నేతృత్వంలో ఏపీ వక్ఫ్ ఇన్ స్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.7,86,000 విరాళంగా అందజేశారు. తెనాలి పిడపర్తిపాలెంకు చెందిన అరుణోదయ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో రూ.1,21,000 విరాళం అందించారు. అలాగే మచిలీపట్నంకు చెందిన ఎమ్.ధనలక్ష్మి రూ.లక్ష విరాళం, అనంతపురానికి చెందిన గుండిగ నాగరాజు రూ.10వేలు విరాళం ఇచ్చారు. కష్టాల్లో ఉన్న వారికి తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ÷రిద్దిరోజుల క్రితం గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116 , అమలాపురానికి చెందిన బోనం వెంకట చలమయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బోనం కనకయ్య రూ.5 లక్షలు, నంద్యాలకు చెందిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఎండీ ఎస్.దినేష్ రెడ్డి, కాలేజీ డీన్ బి.సూర్యప్రకాశ్ రెడ్డి రూ.4 లక్షలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నేతృత్వంలో ప్రజలు, వివిధ సంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.2,95,000, నవ్యాంధ్రప్రదేశ్ ఎ÷-లాస్టిక్ మానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధి జయకుమార్ రూ.2,50,000, మదనపల్లెకు చెందిన గో÷-డలెన్ వాలీ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ ఎన్.వి రమణారెడ్డి, కట్టా దొరస్వామి నాయుడు రూ.2 లక్షలు, అనంతపురానికి చెందిన వి.సురేష్ నాయుడు లక్ష రూపాయలు, బీజేపీ మజ్దూర్ విభాగం నాయకుడు నాగేశ్వరరావు రూ.10వేలు అందజేశారు. కాగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన వారికి మంత్రి నారా లోకేష్ కృతిజ్ఞతలు తెలిపారు.

# సాధ్యమేనా?

న్యూఢిల్లీ,దెబ్బ కొట్టటం వరకు బాగానే ఉంటుంది. దెబ్బ తిన్నోడు ఊరుకోడు కదా? ఏదోలా దెబ్బ తీద్దామనే అనుకుంటాడు. ఇది సాదాసీదా వాళ్లు చేసే పని. అలాంటిది హెజ్ బొల్లా లాంటి కరడుకట్టిన సంస్థకు చెందిన చీఫ్ ను.. సీనియర్ కమాండర్లు హతమైన వేళ.. ఆ సంస్థకు సంబంధించిన రివేంజ్ ఎలా ఉంటుందన్నది ఇప్పుడు కొత్త టెన్షన్ గా మారింది. తమను చావుదెబ్బ తీసిన ఇజ్రాయెల్ సంగతి చూసేందుకు సదరు సంస్థ తహతహలాడుతోంది.మిగిలిన సంస్థలకు హెజ్ బొల్లాకు తేడా ఏమంటే.. వీరి వద్ద ప్రపంచంలోని పలు దేశాలకు లేని ఆయుధాలు వీరి వద్ద ఉన్నాయి. క్షిపణులు.. రాకెట్లు మాత్రమే కాదు సునిశిత శిక్షణ పొందిన వేలాది మంది ఫైటర్లు ఉన్నారు. తమ చీఫ్ ను హతమార్చిన వైనంపై హెజ్ బొల్లా తీవ్రంగా రగిలిపోతుంది. అంతకంతకూ బదులు తీర్చుకోవాలని తపిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇజ్రాయెల్ మీద స్వల్ప స్థాయిలో రాకెట్లను ప్రయోగిస్తున్నారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ స్పందించి.. ఎదురు దాడికి పాల్పడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.అదే సమయంలో చావుదెబ్బ తీసిన హెజ్ బొల్లాను పూర్తిగా క్లియర్ చేయటం.. వారి అనవాళ్లు లేకుండా చేయటం అంత తేలికైన విషయం కాదు. నిజానికి ఇజ్రాయెల్ ఈ లక్ష్యాన్ని సాధించేందుకు పలు ప్రయత్నాలు చేసినా.. ఆశించినంత ఫలితం రాని పరిస్థితి. హెజ్ బొల్లా చేస్తున్న దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్ రెచ్చిపోతే ప్రపంచ శాంతిపై ప్రభావం చూపటం ఖాయమన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.హెజ్ బొల్లాను పూర్తిగా నిర్మూలించేందుకు ఇజ్రయెల్ గతంలో పలు ప్రయత్నాలు చేపట్టాయి. కానీ.. ఆశించినంత ఫలితం రాలేదు. 1978 నుంచి పలుమార్లు లెబనాన్ మీద దాడి చేసినా.. దిగ్బంధించినా పెద్ద ఫలితం రాలేదు. ఏడాదిగా హమస్ మీద పోరు చేస్తున్నప్పటికి సానుకూల ఫలితం అంత తేలికైన విషయం కాదు. గెరిల్లా యుద్ధంతో విజయం అంత తేలికైనది కాదన్నది తెలిసిందే. హెజ్ బొల్లా.. హమస్ .. హౌతీ తదితర గ్రూపులకు ఇరాన్ అండ ఎక్కువ. కానీ.. ఇజ్రాయెల్ మీద నేరుగా యుద్ధం చేసేందుకు ఇరాన్ సిద్దంగా లేదు.ఒకవేళ ఇరాన్ తో యుద్ధం ముదిరితే మాత్రం.. ఇజ్రాయెల్ అణ్వాయుధాల్ని బయటకు తీసే వీలుంది. అదే జరిగితే.. ఇరాన్ సైతం అణ్వాయుధాల తయారీకి దగ్గర్లో ఉందని చెబుతారు. ఈ రెండు దేశాల మధ్య ఎవరు దూకుడుగా వ్యవహరించినా దానికి జరిగే నష్టం భారీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో రెండు దేశాలు కొంతకాలం సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. అయితే.. వైమానిక దాడులకు అవకాశం ఉందంటున్నారు.అంతేకాదు హెజ్ బొల్లాకు చెందిన అత్యంత రహస్య యూనిట్ "బ్లాక్ యూనిట్ (షాడో యూనిట్, యూనిట్ 910)" రంగంలోకి దిగినట్లుగా చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూదుల్ని ఈ యూనిట్ టార్గెట్ చేసుకోవచ్చన్న మాట బలంగా వినిపిస్తోంది. 32 ఏళ్ల క్రితం నాటి హెజ్ బల్లా నేత అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన వేళలో ఈ యూనిట్ ప్రతీకార దాడి చేసింది.

# ధర్మవరం మున్సిపల్ కమిషనర్ చుట్టూ రాజకీయం..



విజయవాడ:ధర్మవరం.. ఈ నియోజకవర్గం ఆసక్తికర రాజకీయాలకు కేరాఫ్. ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ ఇష్యూతో ధర్మవరంలో ఆ రెండు పార్టీల మధ్య గ్యాప్ క్రియేట్ చేస్తుంది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్గా మల్లిఖార్జునను తీసుకురావడం..లోకల్ టీడీపీ క్యాడర్కు..లీడర్లకు నచ్చడం లేదు. ధర్మవరం బీజేపీ ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి సత్యకుమారే మల్లిఖార్జునను తిరిగి మున్సిపల్ కమిషనర్గా తెచ్చారని మండిపడుతున్నారు టీడీపీ నేతలు.ప్రస్తుత ధర్మవరం మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున..గత వైసీపీ హయాంలో కూడా మున్సిపల్ కమిషనర్గా పనిచేశారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అక్రమాలకు మల్లిఖార్జున అండగా నిలిచారని.. మున్సిపల్ కమిషనర్ సహకారంతో కేతిరెడ్డి రెచ్చిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే మల్లిఖార్జున తమను ఎంతో ఇబ్బంది పెట్టారని ఆగ్రహంతో ఉంది టీడీపీ క్యాడర్.వైసీపీ కండువా కప్పుకుంటేనే పనులు చేసి పెడతానని హింసించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించారని, నామినేషన్లు కూడా వేయనీకుండా అడ్డుకున్నారని..అలాంటి వ్యక్తికి మంత్రి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కష్టపడి గెలిపిస్తే తమ మాటను లెక్క చేయకుండా..అపోజిషన్లో ఉన్నప్పుడు తమను ఇబ్బందిపెట్టిన అధికారిని తిరిగి తీసుకొస్తారా అంటూ మండిపడుతున్నారు టీడీపీ నేతలు.

**మంత్రి సత్యకుమార్ రివ్యూ**

ధర్మవరం మున్సిపల్ కమిషనర్గా మల్లికార్జున నియామకం కూటమిలో అసంతృప్తికి కారణమైంది. ఈ నియామకాన్ని ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే లేటెస్ట్గా ధర్మవరం మున్సిపల్ ఆఫీస్లో మంత్రి సత్యకుమార్ రివ్యూ మీటింగ్ పెట్టారు. దీనికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కూడా హాజరయ్యారు.అప్పటికే ఆగ్రహం మీదున్న టీడీపీ శ్రేణులు కమిషనర్ను లోపలికి వెళ్లకుండా అడ్డుకునేందుకు రెడీ అయ్యారు. విషయం తెలుసుకున్న సత్యకుమార్ ఎన్డీయే కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున మంత్రి క్యాంప్ ఆఫీస్కు చేరుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి క్యాంప్ ఆఫీస్ దగ్గర ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు కమిషనర్ మల్లికార్జునను వెనుక గేట్ నుంచి బందోబస్తుతో పంపించేశారు.టీడీపీ నేతల రచ్చ ఇలా ఉంటే మంత్రి సత్యకుమార్..మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వెనకేసుకొచ్చారు. ఆయన సమర్థుడైన అధికారని.. ధర్మవరం అభివృద్ధికి అతడిలాంటి అధికారి అవసరమన్నారు. గత ప్రభుత్వంలో పనిచేశారన్న కారణంతో కొన్ని పార్టీల నేతలు మున్సిపల్ ఛైర్మన్ నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారని..ఇది మంచి పద్ధతి కాదంటున్నారు. అధికారులకు రాజకీయాలను ఆపాదించకూడదన్నారు సత్యకుమార్.

**మంత్రి హామీ**

మరోవైపు ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ నియామకాన్ని వ్యతిరేకించిన పరిటాల శ్రీరామ్.. మంత్రికి అన్ని విషయాలు వివరించామంటున్నారు. మున్సిపల్ కమిషనర్ తీరుతో గతంలో చాలా ఇబ్బందులు పడ్డామని.. వైసీపీ హయాంలో జరిగిన అంశాలకు మల్లికార్జునకు సంబంధం ఉందంటున్నారు.ఈ విషయాలన్నీ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామని.. అన్ని అంశాలను పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు కలిసే ఉన్నాయని..చిన్న చిన్న ఇబ్బందులున్నా.. అంతా సెట్ అవుతుందని చెప్పుకొచ్చారు. ఓవరాల్గా ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ ఇష్యూ బీజేపీ వర్సెస్ టీడీపీ అన్నట్లుగా మారిపోయింది. ఎట్టి పరిస్థితుల్లో మల్లిఖార్జున నియామకాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదంటున్నారు లోకల్ టీడీపీ లీడర్లు. ఇది ఎటుదారి తీస్తుందోమోనన్న చర్చ జరుగుతోంది.

# హైదరాబాద్లో నెలకు రూ.130 కోట్ల భారీ స్కామ్..



హైదరాబాద్,హైదరాబాద్ వాటర్ బోర్డులో భారీ స్కామ్ జరిగినట్లు తెలుస్తోంది. నెలకు రూ.230 కోట్ల ఆదాయం రావాల్సివుండగా కనీసం రూ.100 కోట్లు దాటట్లేదని వాటర్ బోర్డ్ సంస్థ ఎండీ అశోక్? రెడ్డి చెప్పారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ వాటర్ బోర్డులో భారీ కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. కోటికి పైగా జనాభా కలిగివున్న నగరంలో సరఫరా చేస్తున్న నీటికి, వచ్చే ఆదాయానికి పొంతన లేదని మెట్రో వాటర్ బోర్డ్ అధికారులు పలు లెక్కలను బయటపెట్టారు. కమర్షియల్ కలెక్షన్లకు లెక్కా పత్రం లేదని, లక్షన్నర కమర్షియల్ కలెక్షన్లకు 54 వేలు మాత్రమే రికార్డుల్లో ఉన్నట్లు తెలిపారు. కొంతమంది అధికారులు లంచాలకోసం డొమెస్టిక్? కేటగిరీలో మార్చినట్లు చెప్పారు.

**రూ.100 కోట్లు దాటట్లేదు..**

ఈ మేరకు నగరంలో రోజుకు 500 ఎంజీడీలకు పైగా నీటిని సరఫరా చేస్తున్నాం. దీని ప్రకారం వాటర్ బోర్డుకు నెలకు రూ.230 కోట్ల ఆదాయం రావాలి. కానీ రూ.90 నుంచి రూ.100 కోట్లు దాటట్లేదు. కరెంట్ బిల్లు రూ.130 కోట్లు కడుతున్నాం. జీతాలకు రూ.70 కోట్లు, ఉచిత నీటి సరఫరా కోసం రూ. 20 కోట్లు కేటాయిస్తున్నాం. దీంతో నెలకు రూ.130 కోట్లు అప్పు అవుతుండగా ఇప్పటివరకూ రూ.5,100 కోట్ల అప్పు పెరిగిపోయింది. దీంతో ఇకపై వాటర్ బోర్డు ఆదాయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నిర్ణయం తీసుకున్నట్లు వాటర్ బోర్డ్ సంస్థ ఎండీ అశోక్? రెడ్డి తెలిపారు.

**అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు..**

ఇక గ్రేటర్ పరిధిలో పరిశ్రమలు, పెద్ద ఇనిస్టిట్యూట్, మల్టీ బిజినెస్ బిల్డింగ్స్, విల్లాలు, హోటళ్లు, కమర్షియల్? కేటగిరీ కిందకు వస్తాయని తెలిపారు. అయితే ఇవన్నీ కూడా డొమెస్టిక్ క్యాటగిరీ కింద ఉన్నట్లు తెలిసి షాక్ అయ్యామన్నారు. దీంతో వెంటనే అధికారులు సమగ్రంగా సర్వే చేసి డొమెస్టిక్, కమర్షియల్ యాక్టివిటీ కనెక్షన్లను గుర్తించాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ యాప్ రూపొందించి అందులో డేటాను పొందుపరచాలన్నారు. జీహెచ్ఎంసీ నుంచి ఆస్తి పన్ను డేటా సేకరించి సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్షన్ల విషయంలో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**లక్ష కనెక్షన్లు డొమెస్టిక్ ముసుగులో..**

ప్రస్తుతం13.80 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. అందులో10 లక్షలు డొమెస్టిక్ కలెక్షన్స్ ఉన్నాయి. వీటిలో అంగులం పైపులు 54 వేలు ఉన్నాయి. లక్ష కనెక్షన్లు డొమెస్టిక్ ముసుగులో ఉన్నట్లు గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో కనెక్షన్ల కోసం వచ్చే వారి నుంచి కొందరు కిందిస్థాయి అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకుని అక్రమ కనెక్షన్లను ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం ఉంది. ఆయా సెక్షన్ల పరిధిలో అవినీతికి పాల్పడుతున్న వారిని కట్టడి చేసేందుకే ప్రస్తుతం డివిజన్ల వారీగా కనెక్షన్ల వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సర్వే ప్రారంభించినట్లు అశోక్ రెడ్డి వెల్లడించారు.

# తమిళనాడు టూర్లో బీఆర్ఎస్ నేతలకు ఝలక్..



హైదరాబాద్,అధికారం ఉంటే ఆ దర్పమే వేరు. అడుగు వేస్తే సెక్యూరిటీ.. అడుగు తీస్తే స్వాగతం. ఎయిర్పోర్ట్కు వెళ్తే ప్రోటోకాల్..వేరే రాష్ట్రానికి వెళ్తే రెడ్ కార్పెట్తో వెల్కమ్. ఇదంతా పవర్లో ఉన్నప్పుడు ఉండే హడావుడి. వన్స్ అపోజిషన్కు వెళ్తే సీన్ మారిపోతుంది. స్వాగతం మాట అటుంచితే కలిసే నాధుడే ఉండడు. అపాయింట్మెంట్ ఇస్తే గొప్ప.ఈ పరిస్థితులన్నింటినీ తమిళనాడు టూర్లో ఫేస్ చేశారు గులాబీ నేతలు. ఒకప్పుడు బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ ఏ రాష్ట్రానికి వెళ్లినా ఘనస్వాగతం దొరికింది. తమిళనాడు, కర్ణాటక, బీహార్, మహారాష్ట్రలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రెడ్ కార్పెట్ స్వాగతం పలికారు. ఇప్పుడు సీన్ మారిపోయింది. బీఆర్ఎస్ అపోజిషన్లోకి వచ్చింది. పార్టీలు గులాబీ నేతలతో ప్రవర్తించే తీరులోనూ మార్పు వచ్చేసింది.బీసీ రిజర్వేషన్లు, ప్రాంతీయ పార్టీల నిర్మాణంపై స్టడీ చేసేందుకు తమిళనాడుకు వెళ్లారు బీఆర్ఎస్ నేతలు. చట్టసభల్లో కూడా బీసీలు, మహిళలకు రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్.. అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్న రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని డిసైడ్ అయింది. దీనికి తోడు బలమైన ప్రాంతీయ పార్టీల నిర్మాణాన్ని పరిశీలించి గులాబీ పార్టీని కూడా అదే విధంగా బలోపేతం చేయాలని భావిస్తున్నారు గులాబీ బాస్. అందుకోసం బలమైన ప్రాంతీయ పార్టీలున్న తమిళనాడుకు వెళ్లారు 40 మంది బీఆర్ఎస్ నేతలు.

**అపాయింట్మెంట్ సైతం దొరకలేదు..**

తొలిరోజు బీసీ రిజర్వేషన్ల అమలు తీరును పరిశీలించేందుకు తమిళనాడు బీసీ సంక్షేమశాఖ మంత్రితో భేటీ కావాలని అనుకున్నారు. ఆ తర్వాత బీసీ కమిషన్ ఉన్నతాధికారులతో భేటీ అయి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని భావించారు. అయితే చెన్నై వెళ్లిన బీఆర్ఎస్ నేతలకు..ఆ రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి అపాయింట్మెంట్ దొరకలేదు.కొంతమంది అధికారులను కలిసి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రెండో రోజు తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఆ పార్టీ నిర్మాణంపై పూర్తిస్తాయిలో స్టడీ చేయాలని భావించారు. కానీ డీఎంకే పార్టీ ఆఫీస్కు వెళ్లేందుకు గులాబీ పార్టీ నేతలకు అనుమతి లభించలేదు. దీంతో ద్రవిడ వాదంపై పార్టీని మొదలుపెట్టిన ద్రవిడ కజకం పార్టీ ఆఫీస్ను సందర్శించి ఆ పార్టీ ఉద్యమ నేతలతో చర్చలు జరిపారు.తమిళనాడు పర్యటనకు వేసుకున్న ప్రణాళిక పక్కాగా అమలు కాకపోవడం గులాబీ నేతల్లో చర్చకు దారితీస్తోంది. డీఎంకే పార్టీ నిర్మాణం గురించి గులాబీ నేతలు అధ్యయనం చేయాలనుకున్నా అనుమతి దక్కకపోవడం వెనక రాజకీయ కారణాలే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ అంచనా వేస్తుంది.

**పొలిటికల్ వ్యూహం**

ప్రభుత్వ పరంగా కూడా సరైన సహకారం లభించకపోవడం వెనుక పొలిటికల్ వ్యూహమే ఉందన్న అభిప్రాయం గులాబీ నేతల్లో వ్యక్తం అవుతుంది. డీఎంకే పార్టీ అధినేత తమిళ సీఎం స్టాలిన్ తాము తమిళనాడుకు వెళ్లిన సమయంలోనే ఢిల్లీలో పర్యటిస్తుండటం ఓ కారణమని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండటం..జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కూటమిలో డీఎంకే పార్టీ కొనసాగుతుండటం ప్రధాన కారణమై ఉంటుందని బీఆర్ఎస్ నేతలు అంచనా వేస్తున్నారు.రాబోయే రోజుల్లో కేరళ, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్ల అధ్యయనం కోసం పర్యటించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. తమిళనాడు అనుభవంతో ఇతర రాష్ట్రాల పర్యటన సందర్భంగా ముందస్తు ప్రణాళిక వేసుకుని..ఆచితూచి వ్యవహరించాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

# ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కు!?




హైదరాబాద్,భారతీయ జనతాపార్టీ జాతీయ స్థాయిలో గత పదేళ్లుగా చక్రం తిప్పుతున్న ఈ పార్టీ దక్షిణాదిలో మాత్రం పట్టు సాధించడంలో విఫలమౌతోంది. కర్నాటకలో ఏదో బలం ఉన్నా.. అక్కడ ఆ పార్టీ స్థిరంగా వేళ్లూనుకుందని చెప్పడం కష్టం. ఇక దక్షిణాది ఆ పార్టీకి ఏదో ఆశలు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. తెలంగాణలో బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో పట్టు గ్రామీణంలో మాత్రం అంతంత మాత్రమే. అయితే తెలంగాణలో అధికార పీఠం అందుకోవాలన్న ఆ పార్టీ ఆశలు నెరవేరాలంటే మాత్రం ఆ బలం సరిపోదు. ఈ విషయం బీజేపీ అగ్రనాయకత్వానికీ స్పష్టంగా తెలుసు. దాంతో ప్రజలలో ఇంత పలుకుబడి ఉంది అంటే చాలా వారి రాజకీయ నేపథ్యం, ??వారి సిద్ధాంతాలు వంటి వాటిని ఇసుమంతైనా పట్టించుకోకుండా దొరికిన వారిని దొరికి నట్లు పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పేసింది. రాష్ట్రంలో ఇక అధికారమే తరువాయి అన్నట్లుగా భావించింది. అయితే 2023 ఎన్నికలు ఆ పార్టీ విశ్వాసంపై చావు దెబ్బ కొట్టాయి. పార్టీలో విభేదాలు తారస్థాయికి చేరడానికి ఇష్టారీతిగా పార్టీలో చేరికలను ప్రోత్సహించడమే ఇందుకు కారణమని పరిశీలకులు అంటున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ బీజేపీ రాష్ట్రంలో బలం పుంజుకున్నట్లు కనిపించింది. ఏకంగా 9 లోక్ సభ స్థానాలను గెలుచుకుంది. దీంతో 2028 ఎన్నికల నాటికి రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. దీనికి అనుగుణంగా అడుగులు వేస్తోంది. అయితే ఆ అడుగులు తడబడుతున్నాయి. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్నట్లుగా ఉన్నాయి. రాష్ట్రంలో బీజేపీలో నాయకత్వ లోపం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. క్యాడర్ కు దిశా నిర్దేశం చేసి ముందుండి నడిపించే నేత కరవయ్యారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల తరువాత రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ తరువాత స్థానం బీజేపీదే.. ప్రత్నామ్నాయం బీజేపీనే అన్నట్లుగా మారింది. పదేళ్ల పాటు రాష్ట్రంలో అధకారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రంలో మూడో స్థానానికి పడిపోయింది అనిపించేలా పరిస్థితులు మారాయి. అయితే బీజేపీ అంతర్గత కలహాలు, విభేదాలతో ఆ పరిస్థితి చేజేతులా జారవిడుచుకున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్ర నాయకత్వ మార్పు కోసం ఆ పార్టీలో చాలా కాలంగా డిమాండ్ వినిపిస్తున్నా, కిషన్ రెడ్డి స్థానంలో రాష్ట్ర పార్టీకి మరో అధ్యక్షుడిని నియమించే విషయంలో బీజేపీ హైకమాండ్ మీనమేషాలు లెక్కించింది. గతంలో బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీ మీద దూకుడుగా ముందుకెళ్ళేది బిజెపి. అలాగే అటు కాంగ్రెస్ పార్టీని కూడా తన విమర్శలతో ఇరుకున పెట్టి అప్పట్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మూడో స్థానానికి నెట్టేసింది బీజేపీ. కానీ ఎప్పుడైతే బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడిగా పగ్గాలు చేపట్టారో అప్పటి నుంచీ బీజేపీలో దూకుడు మాయమైంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీలో కొద్దిగా ఐక్యతా రాగం వినిపించినా, ఇప్పుడు ఆ ఐక్యత కనిపించడం లేదు.అలాగే అటు హైడ్రాతో కాంగ్రెస్ సర్కార్ కూల్చివేతలతో ప్రజల వ్యతిరే కతను మూటకట్టుకుంటుంటే బీజేపీ చేష్టలుడిగి నిలబడిపోయింది. అదే సమయంలో ఇక అయిపోయిందనుకున్న బీఆర్ఎస్ పుంజుకుని ప్రజా మద్దతు కూడగట్టుకుని హైడ్రాకు వ్యతిరేకంగా జనంలోకి బలంగా వెడుతోంది. కానీ బీజేపీ మాత్రం స్తబ్దుగా మిగిలిపోయింది. అంది వచ్చిన అవకాశాలను జారవిడుచుకుని తెలంగాణలో బీజేపీ రోజురోజుకూ బలహీనమౌతోందని పార్టీ శ్రేణులే అంటున్నాయి.

# కెమికల్ ఇంజనీర్ల నిపుణలేమంటున్నారు?



అమరావతి,ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తిరుమల లడ్డూ వ్యవహారంపై న్యాయస్థానం చేసిన కామెంట్స్తో అధికార- విపక్షం మధ్య రాజకీయ వాతావరణం తారాస్థాయికి చేరింది. బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి తరపు న్యాయవాది చేసిన ఆర్గ్యుమెంట్పై సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. లడ్డూ వ్యవహారం ముగిసిపోలేదని, వైసీపీ కష్టాలు ఉన్నాయని అంటున్నారు రాజకీయ నిపుణులు. కేవలం సీఎం చేసిన కామెంట్స్పై న్యాయస్థానం మాట్లాడినట్టు చెబుతున్నారు.తిరుమల లడ్డూ వివాదంపై పిటిషన్ లేవనెత్తిన అంశాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై గతరాత్రి టీవీ ఛానెళ్లలో డిబేట్లు పెట్టారు. ఇందులో రాజకీయ నేతలు, విశ్లేషకులు, న్యాయ నిపుణులు సైతం పాల్గొన్నారు. ఎవరి అభిప్రాయాలను వారు ప్రస్తావించారు. లడ్డూ వ్యవహారంపై వైసీపీ నేతలకు టెన్షన్ ఇంకా వుందని కంక్లూజన్లో చెప్పుకొచ్చారు.వైసీపీ అధికార గెజిట్ తాటికాయంత అక్షరాలతో హెడ్ లైన్ బ్యానర్ ఐటమ్ రాసుకొచ్చింది. 'ఎలాంటి ఆధారాల్లేవు' అంటూ పేర్కొంది. సిట్ విచారణ ఆపమని న్యాయస్థానం ఎక్కడా ప్రస్తావించలేదు. సీఎం చేసిన కామెంట్స్తో సిట్ ప్రభావితం అవుతుందనేది అసలు పాయింట్.తమ విశ్వాసాలకు ముడిపడిన అంశం కావడంతో సిట్ విచారణ కాకపోయినా, సీబీఐ లేదంటే జ్యుడీషియల్ విచారణ అయినా జరిపించే అవకాశం ఉందని అన్నారు కొందరు న్యాయ నిపుణులు. ఈ వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్.. ప్రధానికి రాసిన లేఖలో సీబీఐ, జ్యుడీషియల్ విచారణ చేయించాలని ఎక్కడా ప్రస్తావించలేదు.దర్యాప్తుకు వైసీపీ నేతలు భయపడుతున్నట్లేనని కొందరి వాదన. ఎందుకంటే కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడంతో సీబీఐ విచారణకు అంగీకరించరని అంటున్నారు. లేదంటే జ్యుడీషియల్ విచారణకు వెళ్లే అవకాశముందన్నది రాజకీయ విశ్లేషకుల వాదన.జూన్లో టీటీడీకి కొత్త ఈవో వచ్చారు. అక్కడి సిబ్బంది ఫిర్యాదు మేరకు కొత్తగా వచ్చిన ఈవో విజిలెన్స్ విచారణ చేపట్టారు. లడ్డూ విషయంలో అనుమానాలు లేవనెత్తింది. దీంతో నెయ్యిని ల్యాబ్కు తరలించి పరీక్షలు నిర్వహించింది. అందులో వచ్చిన రిపోర్టుపై సీఎం నోరు విప్పారు. ఆ తర్వాత ప్రత్యేకంగా సిట్ విచారణకు ఆదేశించింది.

**లడ్డూపై కెమికల్ ఇంజనీర్లు ఏమంటున్నారు?**

తిరుమల నెయ్యిలో కల్తీ జరిగింది నిజమని అంటున్నారు కెమికల్ ఇంజనీర్ల నిపుణులు. వెన్న నుంచి తీసిన నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుందని అంటున్నారు. ఎన్డీబీబీ రిపోర్టులో నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ లేదని తేల్చింది.వెన్న నుంచి నెయ్యి తీయలేదని ఇక్కడ అర్థమైంది. లారిక్ యాసిడ్ 12 శాతం కనిపించింది. ఈ తరహా యాసిడ్ కొబ్బరి నూనెలో ఉంటుంది. కొబ్బరి.. జంతువులకు పెట్టినా అది కేవలం నాలుగైదు శాతం మాత్రమే వస్తుందని అంటున్నారు. లారిక్ యాసిడ్ మార్కెట్లో తక్కువ రేటు వస్తుందని అంటున్నారు.రిపోర్టులో కోకోనట్ లేదా పామ్ కెర్నిల్ కలిసి ఉంటుందని ప్రస్తావించింది. బ్యూట్రిక్ యాసిడ్ లేకపోవడంతో కల్తీ జరిగిందన్నది కెమికల్ నిపుణుల మాట. మాములుగా డెయిరీల్లో పచ్చి పాల నుంచి తీసే ఆవు నెయ్యిలో పాల్మిటిక్ యాసిడ్ 22-25% మాత్రమే ఉంటుంది. రిపోర్ట్లో 40% ఉందని తేలింది. ఇక్కడ కూడా కల్తీ జరిగిందని అంటున్నారు.పాల్మిటిక్ యాసిడ్ 40% రావాలంటే పాం ఆయిల్ లేదా జంతువుల కొవ్వు కలిపితే వస్తుందని రిపోర్టు చెబుతోంది. పాల్మిటిక్ యాసిడ్ 40% రావటానికి ఏఆర్ డెయిరీ ఏమి వాడిందనేది సిట్ అధికారులు తేల్చితే ఈ విషయం తేలిపోతుంది.పాం ఆయిల్ రేటు.. పంది కొవ్వు కంటే ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. పాల్మిటిక్ యాసిడ్ కోసం పాం ఆయిల్ వాడారా ? జంతువుల కొవ్వు వాడారా అనేది తేలనుంది. 40 శాతం పాల్మిటిక్ యాసిడ్ సోర్స్ ఏంటి ? అన్నది తెలిస్తే.. నెయ్యి గుట్టు రట్టు కానుందని నిపుణుల మాట.

# ఎన్నికల వేళ షిండే సర్కార్ సంచలన నిర్ణయం..




మహారాష్ట్ర:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో షిండే సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హిందువులు పవిత్రంగా భావించే ఆవును మహారాష్ట్ర "రాజమాతగా" నిర్ణయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నానాటికీ దేశంలో ఆవులు తగ్గిపోవడం, పురాతన కాలం నుండి భారతీయ సంస్కృతిలో గోమాత స్థానాన్ని గుర్తుంచుకొని, ఇతర కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు మఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే నేతృత్వంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. భారతీయ సాంప్రదాయంలో గోవులకు ఓ ప్రత్యేక స్థానం ఉందని, పురాతన కాలం నుండే ఆధ్యాత్మిక, శాస్త్రీయ ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించింది. దీంతో పాటు దేశీయ ఆవులు సంఖ్య చాలా వరకు తగ్గిపోవడంతో మహారాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే సేంద్రియ వ్యవసాయ విధానాలలో తప్పనిసరిగా ఆవుపేడ వాడకం ఉండాలని తెలిపింది. మనుషులు తినే ఆహారంలో తగిన పోషకాలు వీటివల్ల పెరుగుతాయని పేర్కొంది.ఆవు, దాని ఉత్పత్తులకు సంబంధించి విషయాలు దృష్టిలో పెట్టుకుని సాంస్కృతిక, ప్రాముఖ్యతను పరిగణలోకి తీసుకుని, అలాగే దేశీయ ఆవులు తగ్గిపోతున్న నేపథ్యంలో ఆవులను పెంచేవారిని ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. మనదేశంలో గోవుని దేవునిలా పూజిస్తాం. బయటకు వెళ్లేప్పుడు ఆవును చూస్తే మంచి జరుగుతుందని నమ్మేవాళ్లు కూడా ఉంటారు. ఆవు పాలు, పేడ పవిత్రంగా సమృద్ధిగా ఉపయేగిస్తారని వెల్లడించింది. అంతేకాదు ఆవు పాలు తాగడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయని, అనేక వ్యాధులను నయం చేస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇదిలా ఉండే.. ఓవైపు ఆవును రాజమాతగా కొలుస్తుంటే.. మరోవైపు దేవునితో సమానంగా భావించే గోవుల వధ యథేచ్ఛగా జరిగిపోతుందని చెబుతున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా అక్రమ కబేళను నిర్వహిస్తున్నారు. పోలీసులు ఎన్ని రైడ్ల చేసిన, జంతు సంరక్షణ సంఘాలు ఆందోళనలు చేపట్టినా.. నిర్వహకులు పట్టించుకున్న పాపానపోలేదు. ఈ గోవధ, గో అక్రమ రవాణాపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నా నిర్వాహకు లకు చీమ కూడా కుట్టినట్టు లేదు. ఇకనైనా ప్రభుత్వాలు ఈ విషయంలో సీరియస్ గా వ్యవహరించి గోవధను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్టోబర్ 15 నుంచి పూర్తి స్థాయిలో ఇసుక

విజయవాడ,అక్టోబర్ 15 నుంచి పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులో ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఉచిత ఇసుక విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైకాపా అధినేత జగన్ నిర్వాకంతోనే ఇసుక తవ్వకాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. పేదలందరికీ ఉచితంగా ఇసుక అందించి తీరతామని, త్వరలోనే ఇసుక సమస్యలు పరిష్కారమవుతాయని మంత్రి తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com